ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

శనివారం 07 సెప్టెంబర్ 2024 | సంపుటి: 26 సంచిక: 142

Saturday 07 September 2024 | Vol.No:26 Issue No:142

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.4.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in


## సిఎం రేవంత్ వినాయక చవితి శుభాకాంక్షలు



హైదరాబాద్,సెప్టెంబర్6 : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వాడ వాడల వెలిసే గణెశిష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సీఎం ఇప్పటికే ప్రకటించారు.

## డిఎస్సీ తుది కీ విడుదల

### త్వరలోనే ఫలితాల వెల్లడికి కసరత్తు

హైదరాబాద్,సెప్టెంబర్6 : తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ-2024 పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షల తుది ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. సబ్జెక్టులవారీగా స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ , లాంగ్వే÷-జ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్షల ఫైనల్ ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో మిగతా2లో..

## ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

### ఉదారంగా విరాళాలు అందచేస్తున్న ప్రజలు



వాషింగ్టన్,సెప్టెంబర్6 :అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో మిగతా2లో..

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

### విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం

### సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్6 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్టాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచానా వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను



సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర మిగతా2లో..

## తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

### జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

### నివాళి అర్పించిన హరీష్ రావు.. జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్6 : తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం మిగతా2లో..

## ఖమ్మం వరదలపై కేంద్రమంత్రుల ఏరియల్ సర్వే



మిగతా2లో..

## తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

### పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం

### శాంతించిన గోదావరి.. ఉరకలేస్తున్న కృష్ణమ్మ

హైదరాబాద్,సెప్టెంబర్6 : గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి



మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన మిగతా2లో..

## పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

### కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన



న్యూఢిల్లీ, సెప్టెంబర్6 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన మిగతా2లో..

## వ్యక్తిగత సమస్యలతో సతమతం

### కానిస్టేబుల్ రమణారెడ్డి ఆత్మహత్య

### గోదావరిలో దూకి బలవన్మరణం

### కానిస్టేబుల్ శవం కోసం ముమ్మర గాలింపు

మిగతా2లో..



భద్రాచలం, సెప్టెంబర్6 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఓ కానిస్టేబుల్ భద్రాచలం బ్రిడ్జి పైనుండి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. కానిస్టేబుల్ డెడ్ బాడీ కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటున్నానని తీసుకున్న సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల వరదల్లో తన

## జగన్ లండన్ పర్యటన వాయిదా ?

### డిప్లమాట్ పాస్‌పోర్ట్ రద్దు

### సాధారణ పాస్‌పోర్ట్ కోసం ఎదురుచూపు

### ఐదేళ్ల పాస్‌పోర్టు ఇవ్వాలని కోర్టుల పిటిషన్

### విచారణ సోమవారానికి వాయిదా

మిగతా2లో..

హైదరాబాద్, సెప్టెంబర్6 : వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మూడో తేదీన కుటుంబసమేతంగా లండన్ వెళ్లాల్సి ఉన్నా..ఆయన ఇంకా వెళ్లలేదు. ఏడో తేదీన వెళ్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి . కానీ ఆ



## హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

### కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా

న్యూఢిల్లీ,సెప్టెంబర్6 : హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్



పునియా. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి.అధిక బరువు మిగతా2లో..

## 2026 కల్లా భోగాపురం పూర్తి

### వేగంగా పనులు పూర్తయ్యేలా చర్యలు

### కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విజయనగరం,సెప్టెంబర్6 : భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను ప్రతీ నెలా పరిశీలిస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధ్యాన ఇస్తోందని వివరించారు. 2026, జూన్ కల్లా భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేసే లక్ష్యంతో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.శుక్రవారం విజయనగరం జిల్లాలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... భోగాపురం ఎయిర్?పోర్టు పనులు ఇప్పటి వరకు 40 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ఏపీలో భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదురైనా...పట్టుదలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్రలో వలసలు అరికట్టేందుకు ఈ ప్రాజెక్ట్ మంచి అవకాశమని అన్నారు. భూములిచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ వరద మిగతా2లో..



## వరద నష్టంపై నేడు నివేదిక ఇస్తాం

### ఇన్సూరెన్స్ త్వరగా వచ్చేలా కృషి

### వ్యాపారులు నిలదొక్కుకునేలా చర్యలు

### ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తాం

### వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం

### ప్రజలకు సిఎం చంద్రబాబు హామీ

### వరదనష్టంపై శివరాజ్‌తో సిఎం చంద్రబాబు సమీక్ష

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నష్టం వివరణ

### ఎన్డీఆర్ఎఫ్ నిధుల విడుదలలో మార్గదర్శకాలు మార్చాలి

### శివరాజ్‌కు సూచించిన సిఎం చంద్రబాబు



అమరావతి,సెప్టెంబర్6 : శనివారం ఉదయం కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం రిపోర్టు పంపిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కంపెనీలు సీఎస్ఆర్ ద్వారా



డైరెక్టుగా సాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వ్యాపారులు దెబ్బతిన్నారని... వారు నిలదొక్కకునేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇస్సురెన్స్ సెటిల్ చేయాలంటే.. రియల్ టైంలో మానిటర్ చేస్తామని తెలిపారు. వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు అన్నారు.. ప్రకాశం బ్యారేజి 12 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చిందని.. . దీంతో దీన్ని కూడా స్ట్రీమ్ లైన్ చేసేలా ఏం చేయాలనే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని మిగతా2లో..

# పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.

# జగన్ లండన్ పర్యటన వాయిదా ?

రోజున కూడా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి కారణం పాస్ పోర్టు ఇంకా చేతిలోకి రాకపోవడమే. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న ఆయన పాస్ పోర్టును కోర్టులో సబ్ మిట్ చేయాల్సి ఉంటుంది. కోర్టు పర్మిషన్ ఇచ్చినప్పుడు తీసుకుని మళ్లీ సమయం ముగిశాక కోర్టులోనే సబ్ మిటీ చేయాలి. జగన్ 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన డిప్లొమాట్ పాస్ పోర్టుకు అర్హత సాధించారు. తన అసలు పాస్ పోర్టును రద్దు చేసుకుని డిప్లొమాట్ పాస్ పోర్టు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఎప్పుడు రాజీనామా చేశారో అప్పుడు డిప్లొమాట్ పాస్ పోర్టు ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది. దీంతో విదేశీ పర్యటనకు వెళ్లేందుకు జగన్ తనకు పాత పాస్ పోర్టును ఐదేళ్లకు పునరుద్ధరించాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ.. ఐదేళ్ల కాలానికి పాస్‌పోర్టు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఏడాది మాత్రమే చెల్లుబాటయ్యే పాస్ పోర్టును ఇవ్వాలని తెలిపింది. అయితే జగన్ ఈ ఒక్క ఏడాది పాస్ పోర్టుతో సంతృప్తి చెందలేదు. తనకు ఐదేళ్ల పాస్ పోర్టు కావాల్సిదేనని ఆయన పై కోర్టులో అప్పీల్ చేసినట్లుగా తెలుస్తోంది. దీనిపై విచారణ పూర్తి కాలేదు. సోమవారానికి వాయిదా పడింది. సోమవారం కోర్టులో వచ్చే తీర్పును అనుసరించి ఆయన విదేశీ పర్యటన తేదీలను ఖరారు చేసుకునే అవకాశం ఉంది. ఈ నెల ఇరవై ఐదో తేదీ వరకే సీబీఐ కోర్టు లండన్‌లో పర్యటించడానికి అనుమతి ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో ఉంటున్నారు. వారిలో ఒకరి పుట్టిన రోజు వేడుకల కోసం సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకున్నా... కోర్టు అనుమతి రాకపోవటం, పాస్ పోర్టు రెన్యూవల్ ఆలస్యం కాబోతుండటంతో మాజీ సీఎం జగన్ లండన్ టూర్ వాయిదా పడినట్లయింది. జగన్మోహన్ రెడ్డికి లండన్ వెళ్లడానికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఎందుకని.. వెళ్లి వచ్చిన తర్వాత కావాలంటే పొడిగింపు కోసం పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు కదా అన్న సందేహాన్ని టీడీపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి లండన్ వెళ్తే మళ్లీ తిరిగి వస్తారా లేదా అన్న అనుమానాలు కూడా టీడీపీ నేతలు వ్యక్తం చేస్తూంటారు. ఈ కారణంగా ఈ పాస్ పోర్టు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వాస్తవానికి వైఎస్ జగన్ 3న సతీసమేతంగా లండన్ బయల్దేరి వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల అనుమతి కూడా ఇచ్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం 25 దాకా అక్కడే ఉండాలని భావించారు.

# హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. దాంతో ఆమె భవిష్యత్తు ప్రయాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఆమె ఒలింపిక్స్ ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సమయంలో.. ఎయిర్‌పోర్టు వద్ద కాంగ్రెస్ (అనీనిణస।బబ) ఎంపీ దీపిందర్ హుడా ఆమెకు స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై పలువురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో జరిగిన ఆందోళనల్లో వినేశ్, పునియా కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపా (ఃఏఖ)లో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో దాద్రి స్థానం నుంచి పోటీ చేసిన ఆమె.. ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే స్థానం నుంచి వినేశ్‌ను దించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈసారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. ఈ రాష్ట్రంలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# వరద నష్టంపై నేడు నివేదిక ఇస్తాం

సాయం కోరామని అన్నారు. ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తామని అన్నారు, డాక్యుమెంట్లు తిరిగి వారివి వారికి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రిపోర్టు తాను పంపిస్తానని.. ఇంత వరకూ అయితే తాను పోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వీరందరికి రీహ్యాబిలిటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. రీ షెడ్యూల్ చేసి లాంగ్ టర్మ్ ఇన్‌స్టాల్‌మెంట్‌లు వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీలో ఆరు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏరియల్ సర్వే నిర్వహించి కొల్లేరు వరకూ వెళ్లి తర్వాత బుడమేరును అధ్యయనం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కృష్ణనదికి వస్తున్న వరదపై క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వివరించారు. బుడమేరులో ఇంకా పని ముమ్మరంగా జరుగుతోందని అన్నారు. ముందు బుడమేరు బ్రీచ్ క్లీన్ చేయాలని.. అప్పుడే తాము చేసే పనికి సార్థకత అవుతుందని తెలిపారు. ఆర్మీ అధికారులు కూడా ఇది కొత్త వర్క్ అంటున్నారని చెప్పారు. శానిటేషన్ పనులు 76.2 శాతం జరిగాయని చెప్పారు. ఎక్కడైనా వరద బాధితులకు ఇచ్చే ఫుడ్ క్వాలిటీ బాగోకపోతే తయారీ దారులను తప్పించి వేరే వారికి అప్పగిస్తున్నామని తెలిపారు. 3లక్షల 12 వేల 300 ఫుడ్ ప్యాకెట్లను ఇప్పటివరకు పంపిణీ చేశామని అన్నారు. నాలుగు లక్షల 51 వేల ప్యాకెట్ల పాలు పంపిణీ చేశామని సీఎం చంద్రబాబు వివరించారు. భారీ వర్షాలతో పాడైన 490 కిలో మీటర్ల రోడ్లను మరమ్మతు చేసినట్లు వివరించారు. భారీ వర్షాలతో వరదలతో నిండిపోయిన 10వేల ఇళ్లను ఇప్పటికే శుభ్రం చేశామని.... రాత్రికి మరో 15వేల ఇళ్లను శుభ్రం చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా రవాణా విషయంలో 681 వాహనాలు పనిచేస్తున్నాయని.. అలాగే 1300 పీడీఎస్ ట్రక్కులు పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవేకాకుండా 161 పవర్ బోట్లను ఇంకా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భారీ వర్షాల వల్ల ఏపీ వ్యాప్తంగా 28మంది చనిపోయినట్లు గుర్తించామని అన్నారు. వారి అంత్యక్రియలు చేసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చామని అన్నారు. చాలామంది ఎలక్ట్రీషియన్లు ప్లంబర్లు అవసరమని అన్నారు. స్టవ్ రిపేర్ ఇతర స్పేర్ పార్టులు మార్చే విధంగా సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. ఏపీలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఉపాధి కల్పించాలని అనుకుంటున్నామని అన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారికి మంత్రులు, అధికారులు, టీడీపీ నేతలు త్వరగా సాయం అందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎక్కడా అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంట్లో పుస్తకాలు పోవడం, ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా పోయాయని సీఎం చంద్రబాబు తెలిపారు. వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఏపీలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా సీఎం, అధికారులు వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటిమీటర్ల వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం వివరించారు. రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని సీఎం చంద్రబాబు తెలిపారు. . తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఏపీలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడున్న మార్గదర్శకాలను సడలించాలని సీఎం కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరమ్మత్తులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. శాశ్వత పునరుద్ధరణ పనులకూ తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని సీఎం విన్నవించారు. విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు

## రాకాసి తండను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్06(విజన్ ఆంధ్ర): పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం రాకాసి తండ ప్రజలను ప్రభుత్వం తో పాటు దాతలు కూడా వారిని ఆదుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మొన్న వచ్చిన వరదలకు గిరిజన గ్రామం రాకాసి తండా గ్రామ ప్రజలు కట్టు బట్టలతో మిగిలారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సాయం చేసే దాతలు తమకు తోచినట్లుగా దుప్పట్లు, వంట సామాన్లు,నిత్యావసర వస్తువులు, బట్టలు ఇవ్వాలని ఆయన కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలాంటి వరదలు రావడం మొదటిసారి..ప్రభుత్వ సాయం తో పాటు దాతలు ఆదుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన జెల్లెపల్లి లోని పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిఎంహెచ్ఓ వినతిపత్రం



నిర్మల్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల కనీస వేత 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కర్ల ను పర్మినెట్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం డిఎంహెచ్ఓ వినతిపత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వి రమణ, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు సిఐటియు అధ్యక్షులు పి గంగమని జిల్లా కార్యదర్శి బొమ్మెన.సురేష్ జిల్లా కోశాధికా శ్రామిక మహిళా కన్వీనర్ బి.లలిత సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.రాధ , ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్.చంద్రకళ ఆశ వర్కర్ యూనియన్ ఉపాధ్యక్షులు విజయ, జిల్లా నాయకులు భాగ్య, పద్మ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

కన్నుమూశారు 52 ఏళ్లు బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్‌లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి చాలా పోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణం తీరని లోటన్నారు.

వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయానికి మాజీ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. హరీశ్ రావు వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఉన్నారు. ఇదిలావుంటే జిట్టా బాలకృష్ణా రెడ్డి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, జిట్టా అభిమానులు అడ్డగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి అక్కడి నుంచి బయటపడ్డారు.

# తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ఎగువ నుంచి వరద తగ్గడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 42.2 అడుగుల వద్ద వరద ప్రవహిస్తుండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం రాత్రికి మరింతగా వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తాలిపేరుకు ఎగువ నుంచి వరద వస్తుండడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లు కాగా.. ప్రస్తుతం 69.90 మీటర్ల మేర నీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# వ్యక్తిగత సమస్యలతో సతమతం

తండ్రితో పాటు ఇల్లు, ఆస్తిని కోల్పోయానంటూ కానిస్టేబుల్ రమణారెడ్డి చనిపోయేముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తెలిపాడు. తనకు కార్ యాక్సిడెంట్ జరిగిందని, అప్పటినుంచి రాత్రిళ్లు అసలు నిద్ర కూడా పట్టడం లేదన్నాడు. శుక్రవారం ఉదయం దాదాపు పదకొండున్నర గంటలకు నుండి బ్రిడ్జి మూడవ స్తంభం వద్ద ఓ వ్యక్తి తన మొబైల్, చెప్పులు వదిలిపెట్టి భద్రాచలం బ్రిడ్జి పైనుంచి గోదావరి నదిలోకి దూకాడని ప్రత్యక్షంగా చూసినవారు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి పోలీస్ కానిస్టేబుల్ పిసి 597 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లూస్ టీంలో పనిచేస్తున్నారని ప్రాథమికంగా తెలుస్తోంది.కానిస్టేబుల్ రమణారెడ్డి సెల్ఫీ సూసైడ్ వీడియోలో ఏం చెప్పారంటే.. ఈ యాక్సిడెంట్ వల్ల నేను తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాను. గత 15 రోజుల నుంచి ఈరోజు వరకు ఒక్కరోజు కూడా నిద్రపోలేదు. మా కుటుంబం ఏదో విష వలయం చిమ్మినట్లు అనిపిస్తోంది. నేను జీవితాన్ని ఇంతకంటే ముందుకు తీసుకెళ్లలేకపోతున్నాను. దయచేసి నా కుటుంబసభ్యులు అందరూ నన్ను క్షమించండి. నాని, శ్రీలత, శ్రీధర్, రాజ్యలక్ష్మి.. దయచేసి అంతా నన్ను క్షమించండి. అదేంటోగానీ నా కుటుంబానికి వరుస సమస్యలు, కష్టాలొస్తున్నాయి. మంచి భార్యను ఇచ్చిన దేవుడు 40 ఏళ్లకే ఆమెకు అనారోగ్య సమస్యలు ఇచ్చాడు. అనుకోకుండా ఎందుకు కార్ యాక్సిడెంట్ జరిగిందో కానీ, అప్పటినుంచి నాకు నిద్ర పట్టడం లేదు. ఒకటే భయం భయం. జీవితం ఏమైతుందో తెలియడం లేదు. టెన్షన్ వల్ల జీవితం నరకంగా అనిపిస్తుంది. నాకున్న అన్నింటికన్నా దరిద్రమైన అలవాటు గుడ్డిగా నమ్మటమే. ఈ మధ్య వర్షానికి మా నాన్న జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బులు కొనుక్కున్న ఇళ్లు వరదలకు మునిగిపోయింది. ఈ మానసిక ఒత్తిడి నేను తట్టుకోలేకపోతున్నాను. దయచేసి నన్ను క్షమించండి' అని కానిస్టేబుల్ సెల్ఫీ వీడియో రూపంలో తన ఆత్మహత్యకు గల కారణాలు వెల్లడించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. కానిస్టేబుల్ రమణారెడ్డి మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని భద్రాచలం ఎస్పై తెలిపారు.

# 2026 కల్లా భోగాపురం పూర్తి

బాధితులను ఆదుకునేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని అన్నారు.కానీ, బాధ్యతతో ఉండాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ రాజకీయం చేస్తున్నారని విమర్శలు చేశారు. అసత్య ప్రచారంతో విషయాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కూడా కాలేదు..ఇంత పెద్ద విపత్తు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

## ఖమ్మం వరదలపై కేంద్రమంత్రుల ఏరియల్ సర్వే

హైదరాబాద్,సెప్టెంబర్6 : రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఖమ్మం, పాలేరు, మధిర ప్రాంతాల్లో కేంద్ర మంత్రులు ఏరియల్ సర్వే(ంసతీజీ ఃూబీసల।ఃూ) ద్వారా పరిశీలించారు. వరదలకు కొట్టుకుపోయిన సాగర్ ఎడమ కాలువను పరిశీలించారు. అనంతరం అక్కడ నుంచి కేంద్ర మంత్రులు పాలేరు వెళ్లి వరద పరిస్థితులపై ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించనున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

ట్రంప్‌నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రాట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి.

# డిఎస్సీ తుది కీ విడుదల

ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పా?న్స్ షీట్లను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి రెస్పాన్స్ షీట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాథమిక ఆన్సర్ కీపై ఏకంగా 28 వేల వరకు అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో.. తుది ఆన్సర్‌కీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తుది కీలో ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు మారుతాయో, ఎన్ని మార్కులు కలుస్తాయో అన్న దానిపై ఉత్కంఠగా అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సెప్టెంబరు 10లోపు ఫలితాలు కూడా వెలువడే అవకాశం ఉంది. మరోవైపు తుది కీ వెలువడ్డాక డీఎస్సీ రాత పరీక్ష ఫలితాలను కూడా త్వరలోనే విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో డీఎస్సీ 80 మార్కులకు, టెట్ 20 మార్కులను కలిపి జిల్లాల వారీగా జనరల్ ర్యాంకు లిస్టును విడుదల చేయనున్నారు. ఆ తర్వాత రిజర్వేషన్ల ప్రకారం 1:3 నిష్పత్తిలో మెరిట్ జాబితాను ప్రకటించనున్నారు. వీరికి సంబంధిత డీఈఓలు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తారు. అనంతరం మెరిట్ ఉన్న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్టు 13 వరకు డీఎస్సీ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తులు అందగా... మొత్తం 2,45,263 మంది (87.61 శాతం) పరీక్షలకు హాజరయ్యారు. డీఎస్సీ పరీక్షలకు 34,694 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులకు 92.10 శాతం హాజరయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ 'కీ'ని పాఠశాల విద్యాశాఖ ఆగస్టు 13న విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి ఆగస్టు 20న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. తాజాగ్గా ÷నైల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 29న 'డీఎస్సీ-2024' నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీకి మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం ఖాళీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్-6,508 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్-2,629 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్-727, పీఈటీలు-182 పోస్టులు, ప్రత్యేక కేటగిరీ విభాగంలో స్కూల్ అసిస్టెంట్లు 220 పోస్టులు, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. ఇక జిల్లావారీగా ఖాళీల వివరాలు పరిశీలిస్తే.. రాష్ట్రంలో అత్యధిక ఖాళీలు హైదరాబాద్‌లో 878 ఉండగా.. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో 605, నిజామాబాద్‌లో 601, ఖమ్మం 757, సంగారెడ్డి 551, కామారెడ్డి 506 చొప్పున ఖాళీలను భర్తీ చేయనున్నారు. అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో 93 ఖాళీలను భర్తీ చేయనన్నారు. ఆ తర్వాత స్థానాల్లో రాజన్న సిరిసిల్ల (151), వనపర్తి (152) ఉన్నాయి.

# సంపాదకీయం

## దేశవ్యాప్తంగా ఒకే తరహా విద్య ఉండాలి!

మరోరెండు రోజుల్లో అంటే సెప్టెంబర్ 8న ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటాం. అలాగే సెప్టెంబర్ 5న ఘనంగా గురు పూజోత్సవం జరుపుకున్నాం. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించు కున్నాం. ఏటా ఈ రెండు పండగలను ఘనంగా నిర్వహించుకుంటున్నా విద్య విషయంలో మాత్రం ఏకాభిప్రాయసాధనకు రావడం లేదు. అలాగే విద్యారంగాన్ని పటిష్టం చేయాలన్న ఆలోచన గానీ, జాతీయ విద్యావిధానం తీసుకునిరావాలన్న సంకల్పం కానీ కానరావడం లేదు. దేశాన్ని కట్టి ఉంచడానికి, సమాజా న్ని, ప్రజలను ఒకే గొడుకు కిందకు తీసుకుని రావడానికి, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కేవలం విద్య మాత్రమే దోహదం చేస్తుంది. అలాగే విద్యారంగానికి నిధులు కేటాయింపులు పెంచి ఏకీకృత విద్యావిధానం తీసుకుని రావాలి. మనదేశంలో అనేక విద్యావిధానాలు అమలవుతున్నారు. ఒక్కో రాష్ట్రంలో పదిరకాల విద్యా విధానాలు ఉన్నాయి. వీటన్నింటినీ సమీక్షించి, దేశవ్యాప్తంగా ఒకే తరహా విద్యా విధానం ఉండేలా చేయాల్సిన అవసరం ఉంది. కులానికో, మతానికో విద్యావిధానం కూడా సరికాదు. ఉపాధ్యాయులను నియమించి వారిని గౌరవించుకోవడమే గాకుండా పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవాలి. నిజానికి అక్షరాస్యతలో దేశం ఇంకా వెనకబడి ఉంది. వెనకబడిన ప్రాంతాలు, గిరిజనప్రాంతాలకు విద్య అందడం లేదు. ఉపాధ్యాయులను ఏటా సత్కరించుకుంటున్నా.. పాఠశాలలను బలోపేతం చేయడంలో కానీ, ఉపాధ్యాయనియామకాల్లో గానీ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఉన్న స్కూళ్లను మూసేయడం, క్రమబద్ధీకరించడం చేస్తున్నారు. మారుమూల ప్రాంత పిల్లలకు సైతం విద్యను నేర్పాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్కూళ్లను క్రమబద్ధీకరణ పేరుతో మూసేయడం పాలకుల దాష్టీకానికి నిదర్శనంగా చూడాలి. ప్రైవేట్ రంగంలో విద్యను ప్రోత్సహించి విద్యావ్యాపారానికి పాలకులే కొర్రుపడడం దారుణం. ఒకేదేశం, ఒకే పన్ను, ఒకే చట్టం అంటున్న మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కూడా జాతీయ విద్యావిధానం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా అది కూడా సాకారం కావడం లేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ప్రైవేట్ విద్యారంగం బలపడుతోందే తప్ప ప్రభుత్వ విద్యావిధానం పట్టాలెక్కడం లేదు. దీనికితోడు స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరతతో పాటు, సమస్యలు తిష్టవేసుకున్నాయి. వీటిని పరిశీలించి పరిష్కరించాల్సిన పాలకులు విద్యారంగాన్ని విస్మరిస్తూ చూస్తున్నారు. విద్యారంగంలో మనం ముందుకు పోతున్నామని నాయకులు చెప్పింది నమ్మదానికి లేదు. స్కూళ్లు ప్రారంభమై నాలుగైదు మాసాలైనా ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రంలో కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. నేటికీ అనేక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందడం లేదు. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని ప్రభుత్వం భావిస్తున్నా, మరింత వెనకబడి పోవడం ఖాయం. తెలుగుమీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అని ఎదురు ప్రశ్న వేస్తున్నా రు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అని మరో ప్రశ్న. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? మరో ప్రశ్న. నిజానికి ప్రభుత్వ విద్యా బలోపేతంగా ఉంటే.. అదీ జాతీయ విధానంగా ఉంటే ఇలాంటి ప్రశ్నలు,మీమాంసలు రావు. దేశమంతా ఒకే విద్యావిధానం రావాలి. ఇకపోతే ప్రాంతీయ భాషల్లో బోధన జరగాల్సిందే. అలాగే దేశానికి ప్రపంచానికి అసవరమైన హిందీ, ఇంగ్లీషల్లో రాటుదేలేలా చేయాలి. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. నిజానికి మాతృభాష లోనే పిల్లలు వేగంగా అర్థం చేసుకుని విషయ పరిజ్ఞానం పెంపొందించుకోగలరని పరిశోధనలు రుజువు చేశాయి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలం దరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి,వారిని గతంలోలాగా గౌరవించే సంస్కృతిని బలోపేతం చేయాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదా యాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకో వాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. ప్రాంతీయ భాషలు ఏదైనా విద్య అన్నది ఒక్కతీరుగానే ఉండాలి. పాఠ్యాంశాలు ఒక్కటిగా ఉండాలి. బోధనా విధానం ఒక్కటిగానే ఉండాలి. అలాగే దేశ చరిత్ర, పరిణామాలు, సమగ్రంగా భవిష్యత్ తరానికి తెలియచేసేలా విద్యావిధానం ఉండాలి. వీటిని గుర్తించి ఏకీకృత విద్యావిధానం కోసం కేంద్ర,రాష్ట్రాలు సమిష్టిగా కృషిచేయాలి. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకే తరహా విద్య అందుబాటులో ఉంటే ప్రజల్లో ఏకత సాధించగలం.

## సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6 విజన్ ఆంధ్ర : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, కృషి నగర్ నుండి దీప్తి శ్రీ నగర్ కనెక్టివిటీ రోడ్డు, శ్రీ లక్ష్మీ వెంకట నగర్ కాలనీ నుండి మక్త మహబూబ్ పెట్ కనెక్టివిటీ రోడ్డు, శ్రీల గార్డెన్స్ కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లలో రూ. 1 కోటి 53 లక్షల రూపాయల అంచనావ్యయంతో చెపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన , అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవం తమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశిం చడం జరిగినది.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.

శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :

మంజూరైన అభివృధి పనుల వివరాలు....

1.) కృషి నగర్ కాలనీలో 57. యాబై ఏడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులకు. 2.) కృషి నగర్ నుండి దీప్తి శ్రీనగర్ కనెక్టివిటీ 17. పది ఏడు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులకు. 3.) శ్రీ లక్ష్మీ వెంకట నగర్ కాలనీ నుండి మక్త మహబూబ్ పేట్ కనెక్టివిటీ 37: ముప్పైఏడు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులకు. 4.) శ్రీలా గార్డెన్ కాలనీలో 20. ఇరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులకు. 5.) శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో 22. ఇరవై రెండు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులు. పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణలో మేము....

### మట్టి వినాయకులే ముద్దు...

### విద్యార్థుల ప్రతిభ....





మానకొండూర్ ( సెప్టెంబర్ 6 ) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మయ్య మట్టి వినాయకులే ముద్దు పర్యావరణ పరిరక్షణలో మేము అంటూ ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకుల తయారీలో నిమగ్నమయ్యారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులం తయారుచేసి తమ ప్రతిభను చాటారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఫార్మేషన్ అండ్ గ్రావెల్ కోసం మూడు లక్షల రూపాయిల నిధులు మంజూరు

### ప్రోసిడింగ్ కాపి అందజేత

నిర్మల్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని శివుని తండా నెం.1 నుండి మేధనపూర్ గ్రామం వరకు ఫార్మేషన్ అండ్ గ్రావెల్ కోసం మూడు లక్షల రూపాయిల నిధులు మంజూ రయ్య యని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. శుక్రవారం. ఈ ప్రోసిడింగ్ కాపీని ఆయన గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు గ్రామస్తులు నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క కి ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి తోపాటు కుబీర్ మండలం



మాజీ ఎంపీపీ తుమ్ రాజేశ్వర్ మాజీ జెడ్పిటిసి చౌహాన్ శంకర్,రంగశివుని గ్రామ సర్పంచ్లు దత్తురం పటేల్, రాము, ఆత్మరం, గ్రామ నాయకులు సుభాష్, గోకుల్, రాహుల్,మాజీ మార్కెట్ కమెటి వైస్ చైర్మన్ దిగంబార్ పటిల్, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐకి సన్మానిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ

వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ పేర్కొన్నారు. ముని సిఐ,వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐగా బాధ్యతలు నిర్వర్తించి రాచకొండ కమిషనరేట్ కు బదిలీ అయిన సందర్భంగా సీఐని శాలువా పూల మొక్కతో ఘనంగా సన్మానించడం జరిగినది. ప్రభుత్వ ఉ ద్యోగులకు బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సీఐ ముని మాట్లాడుతూ తన విధి నిర్వహణలో తనకు సహకరించినటువంటి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సిఐ ని జ్ఞాపకతో సత్కరించారు. ఈ సమావేశంలో సి సి ఎస్ ఎస్ ఐ యుగంధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

### - హోప్ ఫౌండేషన్ ద్వారా మట్టి గణపతుల పంపిణి



షాబాద్:సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): షాబాద్ మండల కేంద్రంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హోప్ ఫౌండేషన్ ఛైర్మన్,రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దానిని అందరూ కలసి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, సుధీర్,అశోక్,గోవర్ధన్ రెడ్డి, రఘునందన్ గౌడ్,శ్రీనివాస్, రాములు,కరుణాకర్,అడ్డు, బసవరాజ్ పాల్గొన్నారు.

## సమస్యను తెలుపండి :పరిష్కారం పొందండి!!

### హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజన్ పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ఆ వెను వెంటనే పరిష్కారం పొందుతారని, సమస్యలను పరిష్కారం దిశగా అధికారులను అప్రమత్తం చేసి సమస్యలను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు ఆమె హామీ ఇచ్చారు. హస్తినాపురం డివిజన్లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కాలనీ వారు కోరిన వెంటనే అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులను పిలిపించి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏ కాలనీలో సమస్య ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. వెంకటేశ్వర కాలనీలో డ్రైనేజ్ సమస్య ఉందని తనకు తెలియదని తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ సమాఖ్య రాష్ట్ర నాయకులు దుర్గయ్య గౌడ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమం నేటికీ 670 వ రోజు



మిర్యాలగూడ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ లయన్స్ క్లబ్ మిర్యాలగూడ మరియు వాటి అనుబంధ సేవా క్లబ్ సహకారంతో పేదలకు సేవ చేయాలన్న సహృద్భావంతో ప్రారంభించినటువంటి మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమమును అన్ని క్లబ్బులలో ప్రారంభించాలన్న సంకల్పానికి రూపకల్పన చేసినది pmjf లయన్ వెూహన్ రావు తీగల గారు. వారు ప్రారంభించినటువంటి అల్పాహార వితరణ కార్యక్రమం నేటికీ 670 రోజుకు చేరుకుంది. మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ శుక్రవారం అల్పాహార వితరణ కార్యక్రమానికి దాతలు లయన్ మోహన్ రావు తీగల జన్మదిన సందర్భంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు,రోగుల తరపు బంధువులకు సుమారు 300 మందికి ఈ అల్పాహార వితరణ కార్యక్రమాన్ని కొనసాగించి నట్లు వారు పేర్కొన్నారు. అలాగే కీర్తిశేషులు బోయరాజు పుట్టినరోజు సందర్భంగా వారి మిత్ర బృందం కూడా ఈ అల్పాహార వితరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ బియ్యం నాయుడు, సింగు రాంబాబు, గట్టు వెంకటేశ్వర్లు, సామా శ్రీనివాస్, మిట్టపల్లి విజయ భాస్కర్ శంకర్ నాయక్, ఐ టెక్నిషన్ రమేష్ నాగయ్య, తారా సింగ్, పండు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ నూతన అధ్యక్షులుగా బొమ్ము మహేష్ కుమార్ గౌడ్

### ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ కురుమ



అబ్దుల్లాపూర్ మెట్/ఎల్బీనగర్ అక్టోబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రథసారథిగా,టీపీసీసీ నూతన అధ్యక్షులుగా బొమ్ము మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన టిపిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్ము మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ కురుమ శుక్రవారం కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## గోవింద్ ముసిలయ్య చిరస్మరనియం !!

- అలుపెరుగని రాజకీయ యోధుడు ముసిలయ్య
- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
- ఘనంగా గోవిందు ముసలయ్య పదవ వర్ధంతి.

నందిగామ,సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): నర్సప్పగూడా గ్రామ ప్రజలకు దివంగత మాజీ సర్పంచ్ గోవిందు ముసలయ్య ఎంపీటీసీగా,సర్పంచ్ గా చేసిన సేవలు చిరస్మరనియమని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడలో గ్రామంలో మాజీ సర్పంచ్ గోవింద్ ముసిలయ్య పదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవింద్ ముసిలయ్య రాజకీయ దురంధరుడని మాట తప్పని వ్యక్తిత్వం గలవడని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినవారన్నారు. అలుపెరుగని రాజకీయ యోధుడిగా పేరు గడించారని ముసలయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,గోవిందు కుటుంబ సభ్యులు,తాజా మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్,గోవిందు యాదయ్య,గోవింద్ శేఖర్,గ్రామస్తులు ఆయా గ్రామాల నుండి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణేష్ ప్రతిమలు పంపిణీ

తానూర్, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): తానూర్ మండలం హిప్నెల్లి గ్రామంలోని ఆర్యభట్ట పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి గణేష్ ప్రతిమలు విద్యార్థులకు మరియు స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ హన్మండ్లు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని పిలుపునిచ్చారు,ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో తయారు చేసిన గణేష్ విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల జలచరాలు హానికి గురవుతాయని, నీరు కలుషితమవుతుందని వివరించారు,మట్టి విగ్రహాలు మన పరిసరాలకు హాని కలిగించకుండా పర్యావరణ సురక్షితంగా ఉంటాయని ఆయన చెప్పారు,పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపుతూ, చిన్న చిన్న విగ్రహాలను తయారు చేశారు,ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడమే కాకుండా,సాంప్రదాయ పూజా విధానాలను సురక్షితమైన రీతిలో నిర్వహించడంపై దృష్టి పెట్టారు..

# రోడ్డు విస్తరణ పనులను జిహెచ్ఎంసి కమిషనర్‌తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు త్వరలో నూతనంగా చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను, లింగంపల్లి అండర్ బ్రిడ్జి నిర్మాణం పనులను GHMC కమిషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి డీసీ మోహన్‌రెడ్డి, GHMC ఇంజనీరింగ్ విభాగం టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ విభాగం,శానిటేషన్ విభాగం అధికారులు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, లింగంపల్లి బ్రిడ్జి పనులకు శాశ్వత పరిష్కారం చూపుతామని , రోడ్డు విస్తరణ లో భాగంగా ఎలక్ట్రికల్ స్తంభాలు స్థాన భ్రంశం త్వరితగతిన చేపట్టాలని, ఎలక్ట్రికల్ అధికారులను ఎమ్మెల్యే గాంధీ అదేశిచడం జరిగినది. రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ గారు అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదే విదంగా మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలోఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేయడం జరిగినది. ప్రత్యామ్నాయ రోడ్లు అడగడం జరిగినది అని వీటిని ప్రత్యేకంగా తీసుకోని నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ హిల్ పార్క్ వరకు లింక్ రోడ్డు ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో GHMC SE శంకర్ నాయక్ EE KVS రాజు, DE శిరీష, DE దుర్గ ప్రసాద్,DE స్రవంతి, AE సంతోష్ రెడ్డి , AMOH రవి కుమార్ , స్ట్రీట్ లైట్స్ EE మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

## జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఎస్డిపి మిషన్



నిర్మల్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :నిర్మల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చొరవతో సింగిల్ డోనర్ ప్లేట్లెట్ మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్ తెలిపారు. ఈ పరికరం ద్వారా జనరల్ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ అడ్మిట్ అయిన వారికోసం ఎస్డిపి డోనర్లు అందుబాటులో ఉంటే సదరు పేషెంట్ కు ఉచితంగా ప్లేట్లెట్లు ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామానికి చెందిన ఓ మహిళకు19వేల ప్లేట్ లెట్ కౌంట్ లు ఉంటే జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఉచితంగా ప్లేట్లేట్లు ఎక్కించడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో లో ఈ సౌకర్యం వినియోగించుకుంటే సదరు మహిళకు దాదాపు15వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు




పరిగి,సెప్టెంబర్06(విజన్ ఆంధ్ర): ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన గణపతులను ఉపయోగిస్తే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రాథమిక పాఠశాల గుముడాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శుక్రవారం దోమ మండలం గుండాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతులను తయారుచేసి ప్రదర్శించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాల ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాల గురించి వివరిస్తూ మట్టి విగ్రహాల వాళ్ళ కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన గణప తులకు బదులుగా మట్టి గణపతులను ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్ , వెంకటేష్,భానుశ్రీ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డైల్ 100 కి ఫోన్ చేస్తున్న వ్యక్తికి జైలు శిక్ష



నిర్మల్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :అకారణంగా తాగిన మత్తులో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు అధికారుల సమయాన్ని వృధా చేసినందుకు నిందితున్ని రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఖానాపూర్ సిఐ సైదరావు ఎస్ఐ జి లింబాద్రి తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రామ్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మణ్ (38)అను వ్యక్తి గురువారం రోజున అధిక మద్యం తాగి డయల్ 100 నెంబర్ కు అకారణంగా పలుమార్లు ఫోన్ చేస్తూ పోలీసు వారి విలువైన సమయాన్ని వృధా చేస్తూ న్యూసెన్స్ చేశాడని వారన్నారు ఈ సందర్భంగా నిందితుడు శివరాత్రి లక్ష్మణ్ పై న్యూసెన్స్ కింద కేసు నమోదు చేసుకున్న చేసి కోర్టులో హాజరు పరచగా గౌరవ మెజిస్ట్రేట్ అతనిని రెండు రోజులు జైలు శిక్ష విధించార న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకారంగా డయల్ 100 కు కాల్ చేసి న్యూసెన్స్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మట్టి వినాయకులనే పూజించాలి : కలెక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 ( విజన్ ఆంధ్ర ):పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి వినాయకులను పూజించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పిలుపు నిచ్చారు. శుక్రవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా సత్య శారద , కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత పాల్గొని వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మట్టి విగ్రహాలతో గణపతి పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వపరంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకి తెలిపారు .పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు 2,000 మట్టి విగ్రహాలు సరఫరా చేయడం జరిగిందని వివిధ ఏరియాలో కూడా ప్రజలకు మట్టి విగ్రహాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిళ్లనుందని,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజకు వినియోగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ



నిజామాబాద్, సెప్టెంబర్ 06 :( విజన్ ఆంధ్ర) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నార

## మట్టి గణపతుల పంపిణీ



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో పర్యావరణ ఇంజనీర్ బి రాజేందర్, సహాయక శాస్త్రవేత్త బి లింగయ్య ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్లో పలుచోట్ల మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్, జీడిమెట్ల డిపో తదితర ప్రాంతాలలో మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా పిసిబి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ విజయ దుర్గ దేవాలయం, వాసుదేవాశ్రమం, దయానందనగర్ నిఖిల తంత్ర మైత్రేయ ఆశ్రమాల వద్ద మట్టి విగ్రహాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యస్వామి, శ్రీధరాచార్యులు, జనమంచి శశికుమార్, హరి రాఘవేంద్ర, మిర్యాలమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ సెప్టెంబర్ 06 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై మండల తాసిల్దారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల హద్దులను గుర్తించి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. కాళేశ్వరం 27, 28 ప్యాకేజ్ లో భాగంగా మండలాల వారిగా భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ఈ లక్ష్మి, ఈడియం నదీమ్, తహసిల్దార్లు, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సీజనల్ వ్యాధులు పై అవగాహన



తానూర్, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని జౌల(కే),కళ్యాణి గ్రామాల్లో శుక్రవారం ఎంపిడిఓ అబ్దుల్ సమద్ పర్యటించారు,జౌల(కే) గ్రామంలోని సెగ్రిగేషన్ షేడ్, స్మశాన వాటిక లను సందర్శించారు,అలాగే పారిశుద్ధ్య పనులను పరిశీలించారు,అనంతరం జౌల(కే) అనుబంధ గ్రామమైన కళ్యాణి గ్రామాన్ని సందర్శించి డ్రై డే కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు స్వచ్ఛత అభియాన్ పై అవగాహన కల్పించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు, కళ్యాణి గ్రామంలో భారీ వర్షాలకు ఇండ్లలో వర్షపు నీరు చేరిన ఘటన పై సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశంలో వర్షపు నీరు రాకుండా శాశ్వత పరిష్కారం పై గ్రామస్తులుతో చర్చించారు. నూతన ఐ.ఎచ్,ఎచ్,ఎల్ నిర్మాణంపై సూచనలను అందించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ ట్రాకుల మంజూరు ఘనత అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ కే దక్కుతుంది




నిజామాబాద్ , సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర ): భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందూర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు మాట్లాడుతు ఇండోర్ స్టేడియంల ఘనత అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ కి బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. ఇందూర్ జిల్లాలో జాతీయ అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు, బంగారు పథకాలు అందుకున్న నిఖత్ జారీన్, హుసముద్దీమ్ మహ్మద్, ఎండల సౌందర్య,కె ఆనంద్ వంటి అనేక క్రీడాకారులను అంధించినటు వంటి ఇందూరు జిల్లా నిరాదరణకు గురి అయిందని ఇందూరు నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణం లో ఉన్నటువంటి పాత కలెక్టరేట్ స్థలము అనుకోని ఉన్న గ్రౌండ్ ను మినీ స్టేడియంగా నిర్మించాలని అలాగేపాత ఇరిగేషన్ భవనం యొక్క 2 ఎకరాల స్థలంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని అదేవిదంగా 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారామ్ స్టేడియం లో ఇప్పడివరకు ఎటువంటి సౌకర్యాలు లేక నిరాదరణకు గురి అయినటువంటి రాజారామ్ స్టేడియం ను వెంటనే పూర్తిస్థాయి క్రికెట్ స్టేడియం గా అభివృద్ధి,చేయాలనీ విటన్నిటిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేసారని,పాత కలెక్టర్ గ్రౌండ్ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా ఉండాలని ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , బిజెపి పార్టీ నాయకులందరు గతంలో ధర్నాలు చేసి ఉద్యమం చేపట్టడం జరిగిందని, ధన్ పాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో కూడా స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి, కోచ్‌ల నియామకలకు కృషి చేస్తానని ప్రకటించారని ,ఎమ్మెల్యే వల్లే ఇందూర్ జిల్లాకి ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం ట్రాకుల నిర్మాణనికి శ్రీకారం చుట్టిందన్నారు ఇందూర్ జిల్లాలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని వారికీ సరైన సదుపాయలు, కోచ్ లు లేరని ఎమ్మెల్యే తన లేఖల ద్వారా జిల్లా కలెక్టర్ మంత్రుల దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందూర్ జిల్లాకు రాష్ట్ర వ్యాప్తంగా స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది అంటే ఈ ఘనత ఎమ్మెల్యే ధన్ పాల్ కే దక్కుతుంది అన్నారు. వారి చొరవతో ఇండోర్ స్టేడియం నిర్మాణం, కోచ్ నియామకాలు జరుగుతాయాన్నారు. ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం వచ్చాక కబ్జాలకు, కమిషన్లకు తెగపడి మేము స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలన్నా స్థలంలో వాళ్ళ పార్టీ ఆఫీస్ నిర్మించాలని చూసిన దుర్మార్గులు కాంగ్రెస్ నాయకులన్నారు, ఎమ్మెల్యే చొరవతో ఇందూర్ నగరానికి స్పోర్ట్స్ స్టేడియం వస్తే ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు మా కృషే అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు,ఎమ్మెల్యే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా స్పోర్ట్స్ కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఇండోర్ స్టేడియంల నిర్మాణం అభివృద్ధికి శ్రీకారం చూడుతుందన్నారు, కామారెడ్డిలో చెల్లని రూపాయి షబ్బీర్ అలీ ఇందూర్ కి వస్తే ఇందూర్ ప్రజలు కర్రు కాల్చి వాత పెడితే ఇంకా సిగ్గులేకుండా ఇక్కడే తిరుగుతున్నాడని అన్నారు, ఎమ్మెల్యే కృషితో నిర్మాణం అయ్యే స్పోర్ట్స్ స్టేడియం, ట్రాకుల నిర్మాణం శంకుస్థాపన షబ్బీర్ అలీ చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మీసేవ శ్రీనివాస్, శీల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, మఠం పవన్, కోర్వ రమేష్, మీ సేవ శ్రీనివాస్,శిలా శ్రీనివాస్,కిరణ్,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ





కాప్రా/కీసర, సెప్టెంబర్ 6 (విజన్ఆంధ్రప్రతినిధి) : పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్. మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. హెచ్ఎండీఏ సహకారంతో ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ.సీ.ఐ.ఎల్ చౌరస్తా వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహిం చాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలు అందంగా కనిపించినా పూజల అనంతరం వాటిని చెరువులు నాళాలలో నిమజ్జనం చేయడం వలన నీరంతా కలుషితమై నీటి రంగు మారడమే కాక తాగడానికి పనికి రావన్నారు. పైగా ఆయా చెరువులు నాళాలలో ఉండే చిన్నజీవులు తాగడానికి ఇబ్బంది పడతాయని ఆయన వివరించారు. పూజలు అందుకున్న మట్టి వినాయక విగ్రహాలను మన ఇంట్లోనే నిమజ్జనం చేసి ఆ నీటిని మొక్కలలో మొక్కల కుండీలలో పోయాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్న వారం అవుతామని పేర్కొన్నారు. ఇటువంటి విషయాలు పిల్లలకు తెలియజేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్. ఎఫ్. మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్, ఈ.సీఐ.ఎల్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ చారీ , విష్ణు ఏ ఐ వై ఎఫ్ నేతలు చందు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



షాబాద్:సెప్టెంబర్ 06(విజన్ఆంధ్ర): చేవెళ్ల నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేవెళ్ల నియోజక వర్గం శాసనసభ సభ్యులు కాలే యాదయ్య,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్గంటి మధుసూదన్ రెడ్డితో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. షాబాద్ మండలంలో మొత్తం 34 మంది లబ్ధిదారులకు గాను రూ 12,45,500 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్ర శేఖర్,మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య,వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచులు ఖాజామియా పటేల్,జనార్దన్ రెడ్డి,నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి,సుభాష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహమ్మద్ అహమ్మద్ జానీ,శేఖర్,సత్యం, అనంతరెడ్డి,చేవెళ్ల స్వామి,ఎండి రఫీక్ ,రామ్ రెడ్డి,సుధాకర్ గౌడ్,విగ్నేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

### - జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా



నర్సాపూర్, సెప్టెంబర్ 6:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి ): నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో శుక్రవారంనాడు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొర్లపు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వాతావరణ కాలుష్య లేకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను తీసుకొని పూజలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు రేఖవెంకటేశం గుప్తా, పైడి శ్రీధర్ గుప్తా, జూలూరి వెంకటేశం, శ్రీనివాస్, హరీష్, సుధాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .

## జైనూర్ లో జరిగిన మతపరమైన దాడులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముస్లింలపై జరిగిన 19వ ఘటన ఇది..

### జమితతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ డిమాండ్

మానకొండూర్ ( సెప్టెంబర్ 5) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మయ్య : ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో జరిగిన మతపరమైన దాడుల ఘటనకు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని జమీయతుల్ ఉలేమా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్ ఒకపత్రిక ప్రకటనలో అన్నారు. జైనూర్ లోని ఒక గ్రామానికి చెందిన ఒక వర్గం మహిళపై మరొక వర్గం వ్యక్తి అత్యాచారయత్నం, దాడి చేసిన అంశంలో దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా కఠిన శిక్ష పడేట్లు చేసి బాధితురాలికి న్యాయం చేయాల్సింది ఉండగా.. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఈఅంశానికి ఏమాత్రం సంబంధం లేని ముస్లిం దుకాణాలను టార్గెట్ చేసి కాల్చివేయడంతో పాటు మస్జిద్ లలో చొరబడి పవిత్ర గ్రంథాలను చిందరవందర చేయడం, అద్దాలను పగలగొట్టడం, మస్జిద్లోని సామాగ్రిని ధ్వంసం చేయడం, మదర్సాపై భౌతిక దాడులు చేయడంతో పాటు ముస్లింల ఇండ్లలోకి చొరబడి ముస్లిం మహిళలను భయభ్రాంతులకు గురిచేసి భౌతిక దాడులకు తెగబడటం సిగ్గుచేటని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.గత 9ఏండ్లు తెలంగాణను పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని, ముస్లింలు ముక్తకంఠంతో ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో ఇది 19వ ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన ఘటన జరగడం దారుణమని ఆరోపించారు. ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పరవాలేదు కానీ ముస్లింల ఇండ్లపై, దుకాణ సముదాయాలపై, మస్జిద్‌లపై, మదరసాలపై భౌతిక దాడులకు తెగబడి, ధ్వంసం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన కాలంలో అటు దేశంలోనూ ఇటు రాష్ట్రాల్లోనూ శాంతిభద్రతల పరిస్థితి అదుపులో ఉండదని ఏదో ఒక రకమైన మతకల్లోలాలు జరుగుతాయని, కాంగ్రెసేతర పార్టీల నేతలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ముక్తకంఠంతో ఆరోపించిన అంశాన్ని పరిశీలిస్తే.. తాజా పరిణామాలను చూస్తే నిజమేనని అర్థమవుతున్నట్లు చెప్పారు. ఏజెన్సీ బందుకు పిలుపునిచ్చిన అంశంలో ఇంటలిజెన్స్, ఎస్ బి నుంచి ముందస్తు సమాచారం ఎందుకు లేదని ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఘటన జరిగి రెండు రోజులు కావస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కనీసం ఒక ప్రకటన రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. దాడులు చేయడానికి ఇంత పెద్ద ఎత్తున వ్యక్తులు ఎక్కడి నుంచి వచ్చారు బయటివారా లేక స్థానికుల అని వారిని గుర్తించి వారిపై కేసులు పెట్టిన దాఖలాలు ఉండకపోవడం దారుణమైన అంశంగా అభివర్ణించారు. గడచిన బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో మతపరమైన దాడులు జరగలేదని గుర్తు చేశారు. జైనూర్ మండల కేంద్రంలో మస్జీద్, మదర్స, ముస్లింల దుకాణ సముదాయాలపై చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు జరుగుతుంటే, రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడి చేసిన దుండగులపై కమ్యూనల్ యాక్ట్, పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణపరిహారంగా 50 లక్షల ఎక్స్రేషియా తో పాటు కాలిపోయిన దుకాణ సముదాయాలను నిర్మించి ఇవ్వాలని, ఏ ధర్మానికి సంబంధించినది అయిన ప్రార్థన ఆలయాలపై దాడి చేసే దుండగులు, ఏ ధర్మానికి చెందిన వారైనా మరణశిక్ష పడేట్లు చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రకటన చేయాలని దాడి జరిగిన ప్రాంతంలో ప్రభుత్వ పెద్దలు పర్యటించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## గిరిజన మహిళను హత్య చేయడానికి ప్రయత్నించిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అలివేలు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : అసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ లో గిరిజన మహిళ మీద అత్యాచారం చేసి ఎక్కడ దొరికిపోతానో అని గిరిజన మహిళను హత్య చేయడానికి ప్రయత్నించిన నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పిలుపు మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అలివేలు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని వర్గాలకు మాత్రమే అండగా ఉంటుందని, తప్పులు చేసిన వారిని కాపాడాలని ప్రయత్నిస్తుందని, ప్రశ్నించిన వారి పై కేసులు పెట్టి దాడులు చేసి బెదిరిస్తుందని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వం ఉన్న లేకున్నా ఒకటే విమర్శించారు. గిరిజన బిడ్డ సీతక్క మంత్రిగా కొనసాగుతున్న ఈరోజు వరకు ఎటువంటి కఠినమైన చర్యల్ని ప్రభుత్వం తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గిరిజనులపై జరుగుతున్న పోలీసుల దాడులను ఆపకపోవడం, గిరిజన మంత్రి సీతక్క మంత్రి పదవిలో ఎంత మాత్రం కొనసాగే అర్హత లేదని అన్నారు.. రోజుకో చోట మహిళలపై ఆడపిల్లలపై అకృత్యాలు జరుగుతున్న కఠినమైన చర్యలు తీసుకోలేని ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ చౌరస్తాలో మహిళలందరూ నిరసన కార్యమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ అరకాల సుధ, రాష్ట్ర నాయకురాలు ఝాన్సీ , అసెంబ్లీ కన్వీనర్ నాగమణి, రేవతి సింగ్, బిజెపి మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్తినాపురం వినాయక నిమజ్జనానికై ప్రత్యేక "నీటి కొలను"

### హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్



ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి):గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్లో వినాయక నిమజ్జనం కోసమై ప్రత్యేక నీటి కొలను ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ వెల్లడించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ విస్తృతంగా పర్యటించి, మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేస్తున్నట్టు కార్పొరేటర్ తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు అపార్ట్మెంట్లు ఇతరులు ఏర్పాటు చేస్తున్న వినాయకులను ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతారని గమనించి డివిజన్ పరిధిలోని హుడా భారతి కాలనీలో వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం చేసేవారు నీటి కోలాన్ ను వినియోగించుకోవాలని కోరారు. 6 అడుగుల వరకు వినాయకుల నిమజ్జనం చేయవచ్చని తెలిపారు.పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజిద్దామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. జిహెచ్ఎంసి ద్వారా పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులను కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నవరాత్రులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## పండుగలను సోదర భావంతో కలిసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలి

### -ముధోల్ సిఐ మల్లేష్



తానూర్,సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్.ఎస్.ఆర్ పంక్షన్ హాల్ లో పోలీసులు ఆధ్వర్యంలో గణేష్ పండుగ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ముధోల్ సిఐ మల్లేష్ మాట్లాడుతూ పండుగులను హిందు,ముస్లిం సోదరులు సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు,గణనాథుడు నిమ్మజనం ప్రశాంతంగా సాగేలా చూడాలని కోరారు,ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై లోకం సందిప్,ఎంపిడిఓ అబ్దుల్ సమద్,డిప్యూటీ తహశీల్దార్,విద్యుత్ శాఖ అధికారులు,ఆర్ఐ మోహన్ సింగ్,వీడిసి మాజీ అధ్యక్షులు శివాజీ పటేల్,ఆలయ పూజారి సచిన్ మహారాజ్,మాజీ సర్పంచ్లు మాధవరావు పటేల్‌బాలాజీ,సత్యనారాయణ పటేల్,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,గణేష్ మండపం నిర్వహకులు,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు,తదితరులు,పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ సమగ్ర కులగణన చేసి స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ అమలు హామి నెరవేర్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు దీక్షా కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర కార్యదర్శి అరవిందస్వామి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు మాట్లాడుతూ ఎలక్షన్ హామిలను వెంటనే అమలు చేయలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల వ్యతిరేకతన ఎదుర్కుంటారని పేర్కొన్నారు. రిజర్వేషన్ కల్పిస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచి పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తామని చెప్పిన ఇంతవరకు అమలుపరచడం లేదు కాంగ్రెస్ పార్టీపై నిరసనగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని శుక్రవారం రోజు విజయవంతం చేయసిన బిసి నాయకులకు వివిధ సంఘాలు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం అరవింద్ స్వామి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా చెన్నరాములు ముదిరాజ్, గంధం నాగరాజు, గోపాలకృష్ణ యాదవ్, ఏదుల శరత్ గౌడ్, మోష, గండు శివుడు, రమేష్ సిపిఐ, ఉందేకోటి ఆంజనేయులు, గన్నోజి రవికుమార్, మరియు నాయకులుగా, చలమారెడ్డి, గడ్డిగోపుల మహేష్, ఎల్ ఐసి తిరుపతయ్య, శివ స్వరూప్ గౌడ్, సుభాష్ చంద్ర, కళ్యాణ్ యాదవ్, మనోహర్ యాదవ్, జాకీర్,కృష్ణ, సురేష్ యాదవ్, రవి గౌడ్,తిరుమలాపూర్ బాలు, జాఫర్, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లా పానగల్ మండలంలో డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్. మండలంలోని తలరాళ్లపల్లి బండమీదిపల్లి గ్రామాలలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు ఇళ్ల పక్కన మురికిగా ఉన్నటువంటి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీని సెక్రెటరీ ఆదేశించారు అనంతరం పాన్గల్ కేజీబీవీను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాటశాల పనులను పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి పిడిఆర్డిఓ ఉమాదేవి తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఛాంబర్ లో సివిల్ సప్లయి అధికారులతో సి.యం.ఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు.బియ్యం ఇస్తున్న రైస్ మిల్లులను ప్రశంసించారు. వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకపోవడం అనేది సరికాదని దీనివల్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. బియ్యం ఇవ్వకుండా మొండిగా ఉన్న రైస్ మిల్లులు అబ్రార్ ఇండస్ట్రీ, సత్య ఇండస్ట్రీ తిరుమల ఇండస్ట్రీ, శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీ లపై కేసులు నమోదు చేయాలని సూచించారు.ఎన్నిసార్లు చెప్పినా వినకుండా వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వని రైస్ మిల్ యజమానులపై వెంటనే కేసులు బుక్ చేయాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోకుండ కాలాయాపన చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. వరి ధాన్యం తీసుకొని రైస్ మిల్లులో ధాన్యం లేని రైస్ మిల్లులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పుడు బియ్యం ఇవ్వని రైస్ మిల్లులు ఇక నుండి ధాన్యం ఇవ్వవద్దని సివిల్ సప్లై అధికారినీ ఆదేశించారు. ఇప్పటికే ఫారం 2 ద్వారా నోటీస్ ఇచ్చిన మిల్లులకు ఫారం 3,4 ద్వారా నోటీస్ జారీ చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి టీలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నాయక చవితి శుభాకాంక్షలు :కలెక్టర్



నిజామాబాద్ , సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వెలిబుచ్చారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ అభినందనీయం

### జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్..



ములుగు సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ శబరీష్ కు అదనపు కలెక్టర్ మహేందర్ జీ లకు మట్టి గణపతిలను అందజేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వలన పర్యావరణం పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలందరూ కూడా మట్టి గణపతి పూజించి విఘ్నేశ్వరుని ఆశీర్వాదం పొందాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ములుగు లయన్స్ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం 300 ఉచిత మట్టి వినాయక పంపిణీ చేయుచున్నామని అన్నారు. ములుగు జిల్లా వాసులందరి కూడా మట్టి గణపతుల పూజించి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ ములుగు వద్ద శనివారం ఉదయం 7:30 కు పంపిణీ చేసే ఉచిత మట్టి గణపతులను జిల్లా ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చుంచు రమేష్, జిల్లా ఎంసీ మెంబర్ కొట్టే రాజిరెడ్డి పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): శేరిలింగంపల్లి నియోజకవర్గ హౌప్రజలందరికి, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు ,పార్టీ శ్రేయభిలాషులకు ,పాత్రికేయ మిత్రులకు, అధికారులకు ,అనాధికారులకు ,మిత్రులకు ఆత్మీయులకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహౌవినాయకుడు. అని హౌఅందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని హౌఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయకహౌచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ హౌఅధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఓక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ఈరోజు కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ ఫేజ్ 2 లో సాంస్కృతిక సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్

మట్టి వినాయకుడిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం.

పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారు చేయించి ఆల్విన్ కాలనీ లో ఉన్న కాలనీవాసులకు, బస్తీ వాసులకు సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్న నిర్వాహకులను రవి కుమార్ యాదవ్ అభినందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని కాపాడుతూ చక్కని వాతావరణం లో గణేష్ చవితి పండగను జరుపుకోవడం మంచి సాంప్రదాయమని తెలుపుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ గణపతిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు, నరేష్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, రామరాజు ,నరసింహ చారి ,లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, చాంద్, సుధాకర్ ,సురేష్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కమిషనర్ పై (కంటెంప్ట్ ఆఫ్ కోర్టు) కోర్టు ధిక్కరణ కేసు



కాప్రా/కీసర, సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): దమ్మాయిగూడ నాసిమ్ చెరువులో హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించి కొనసాగుతున్న స్మశాన వాటిక పనులను నిలిపి వేయడంలో విఫలమైన మున్సిపల్ కమిషనర్ పై రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో కోర్టు ఉత్తర్వుల ధిక్కరణ (కంటెంప్ట్ ఆఫ్ కోర్టు)కేసు శుక్రవారం నమోదైంది. జస్టిస్ వినోద్ కుమార్ ధర్మాసనం సదరు కోర్టు ధిక్కరణ కేసు విచారణను చేపట్టింది. కోర్టు ఆదేశాలను ధిక్కరించి చేపట్టిన నిర్మాణంపై వచ్చే వాయిదా లోగా సమాధానం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను కోర్టు ఆదేశించింది. స్మశాన వాటిక నిర్మాణ పనులకు టెండర్ నోటిఫికేషన్ ఉత్తర్వులను జారీ చేసిన కమిషనర్ పనులను నిలిపివేయాలని హైకోర్టు ఇచ్చిన స్టే ను బేఖాతార్ చేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు బఫర్ జోన్ లో స్మశాన వాటిక ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తారని కాలనీ వాసులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో జంట నగరాలలోని చెరువులు, కుంటలలోని ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తుంటే అందుకు విరుద్ధంగా దమ్మాయిగూడ నాసిమ్ చెరువును వందలాది లారీల సహాయంతో గృహ నిర్మాణ వ్యర్థాలను తెచ్చి పూడ్చి వేస్తూ స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నా జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. హైడ్రా గుర్తించిన చెరువులలో దమ్మాయిగూడ నాసిమ్ చెరువు కూడా ఉండడం విశేషం. ఇప్పటికే చెరువు ప్రాంగణంలోని ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ లలో జరిగిన నిర్మాణాలను హైడ్రా అధికారులు గుర్తించి మార్కింగ్ చేసినట్లు సమాచారం. ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ తో పాటు చెరువు నాలా పరిసర ప్రాంతాలను పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్లాట్లు చేసి అమ్ముకొని లబ్ధి పొందినట్లు హైడ్రా గుర్తించింది. ప్లాట్లు చేసి అమ్మిన గృహ నిర్మాణాలకు అండగా నిలిచిన రాజకీయ నేతలు, అధికారులా వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.

# జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప, సెప్టెంబర్ 06 : (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ నెల 07న "వినాయక చవితి" పర్వదినాన్నిపురస్కరించుకుని. వారు శుక్రవారం ఒక ప్రకటనలో. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని. ఈ వినాయక చవితి పర్వదినం. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.

జిల్లా సుభిక్షంగా ఉండాలి : వినాయక చవితి సంధర్భంగా ఆ మహాగణపతి ఆశీస్సులతో. ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు.పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ..కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు ఎస్.పి. హర్షవర్ధన్ రాజు, జేసి అదితి సింగ్, ఎంపీలు, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు ఆ ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతాఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

# సామాజిక సేవే పరమావధిగా పని చేయాలి

## -కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ



తొర్రూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సేవే పరమావధిగా పనిచేయాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ తెలిపారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ సమావేశానికి కేయూ కోఆర్డినేటర్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ తొర్రూరు, నెల్లికుదురు కోఆర్డినేటర్లు బరిగెల నారాయణ, మర్సకట్ల అనిల్ కుమార్ లతో కలిసి ప్రొఫెసర్ నారాయణ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవరదల విధ్వంసంతో సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకునేందుకు జాతీయ సేవా పథకం విభాగం కృషి చేస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలోని వరద బాధితులను ఆదుకునేందుకు ఎన్ఎస్ఎస్ కృషి చేసిందన్నారు. రూ. 38 వేల విలువచేసే నిత్యవసర సరుకులు రావిరాల బాధితులకు అందించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో అనేకమంది అభాగ్యుల జీవితాలు తలకిందులయ్యాయని, జలవిలయంతో రోడ్డున పడ్డ బాధితులను ఆదుకునేందుకు జాతీయ సేవా పథకం విభాగం కృషి చేస్తుందన్నారు. ప్రకృతి కూల్చిన వారి ఆవాసాలను మనోనిభరాన్ని తిరిగి నిలబెట్టేందుకు తమ వంతు ప్రయత్నం చేశామన్నారు. ఈ సంకల్పంలో భాగస్వాములైన ఎన్ఎస్ఎస్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనుముల సుధాకర్, లడే మహేందర్, కక్కెర్ల రామ్మూర్తి, పెద్దూరి వెంకటేశ్వర్లు, మల్లయ్య, ఉప్పలయ్య, శ్రీను , శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి



తొర్రూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితేనే ఆశించిన గమ్యాన్ని చేరుకుంటారని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాటోత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ కష్టాన్ని చూసి భయపడితే లక్ష్యాన్ని చేరుకోలేమని తెలిపారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక చొరవ చూపుతుందని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెదలాలని, దేశభక్తి, మానవతా భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నతంగా రాణించాలని అన్నారు. విద్యార్థులకు ప్రేరణనిచ్చే అధ్యాపకులు కళాశాలలో ఉండడం అదృష్టమన్నారు. ఫెయిల్యూర్ తర్వాత సక్సెస్ వస్తుందని, ఎన్నిసార్లు ఫెయిలైనా చివరి వరకు పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, అధ్యాపకులు రజిత, సంధ్య, సునిత విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల పాత్ర కీలకం



తొర్రూరు సెప్టెంబర్ 6 ( విజన్ ఆంధ్ర): విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వెలికట్ట ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు పోగు శ్రీనుబాబు, ఉమాదేవి లు తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు డీకొండ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు, వెలికట్ట పాఠశాలల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం లు మాట్లాడుతూ ఎవరైనా జీవితంలో స్థిరపడాలంటే,ముగ్గురు కారణమవుతున్నారని, వారిలో మొదటి ఇద్దరు తల్లిదండ్రులు అయితే మూడోది గురువులు అని పేర్కొన్నారు. మన జీవితంలో అజ్ఞానపు చీకట్లను తొలగించి వెలుగుల వైపు నడిపించే వారే ఉపాధ్యాయులు అని కొనియాడారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది.. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమన్నారు. విద్యార్థుల బాగోగుల కోసమే ఉపాధ్యాయులు పనిచేస్తారని, ఉపాధ్యాయులపై విద్యార్థులకు భక్తిభావం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బత్తుల యాకయ్య, కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు బంధు నారాయణ, కోమాళ్ళ కిషన్ రావు, రమేష్ బాబు, వీరభద్రం దీకొండ బిక్షపతి, ఉపాధ్యాయులు జే వీ రామ్, అనంతరెడ్డి, వసుంధర, హారిక, జ్యోతి, రుక్ముద్దీన్ కుమారస్వామి, గీత, రాజేష్ విజయ, ఇబ్రహీం, సంధ్యారాణి, చంద్రశేఖర్ రెడ్డి, రాణి, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలోని ప్రమాదాల జంక్షన్ లను పరిశీలించిన డిఎస్పి రాజశేఖర రాజు



మిర్యాలగూడ సెప్టెంబర్06 (విజన్ ఆంధ్ర ):శుక్రవారం నార్కెట్ పల్లి – అద్దంకి హైవేపై జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకై మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ఐదు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది మిర్యాలగూడలోని జంక్షన్, నందిపాడు క్రాస్ రోడ్, చిల్లాపూర్ క్రాస్ రోడ్, చింతపల్లి క్రాస్ రోడ్ మరియు ఈదులగూడెం జంక్షన్ లను జాయింట్ విజిటింగ్ చేసి పలు సూచనలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, హైవే అథారిటీ ఇంజనీర్స్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు ఆర్ అండ్ బి జెఇ పాల్గొనడం జరిగింది

# జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు

**మట్టి ప్రతిమలను పూజిద్దాం.పర్యావరణం కాపాడుకుందాం**

**విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష**



కడప, సెప్టెంబర్ 6( విజన్ ఆంధ్ర) జిల్లాలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా. ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు

# శిష్యుడు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను సత్కరించి డాక్టర్ గానుగపెంట హనుమంతరావు



మైదుకూరు, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను, గురువు బద్వేల్ కు చెందిన భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ఘనంగా సత్కరించారు,గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరులో ఎమ్మెల్యేను వారి స్వగృహంలో కలిసి శాలువ,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ,బాల్యంలో తన వద్ద చదువుకున్న పుట్టా సుధాకర్ ,గురువుకు తగ్గ శిష్యుడుగా ఎదిగారన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ హనుమాన్ యంత్రాన్ని స్వయంగా, సుధాకర్ కుడి చేతికి కట్టారు. 16వ తేదీ బద్వేలులో జరిగే తన జన్మదిన వేడుకలకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం మైదుకూరు శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ అయిన పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, గురువు చేతితో సత్కారాన్ని పొందడం తన పూర్వజన్మ సుకృతంగాభావిస్తున్నానన్నారు. తన గురువు జన్మదిన వేడుకలకు తప్పక హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టా ప్రభాకర్ యాదవ్, పాత్రికేయుడు మరియు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు తప్పవు

## -జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



జనగామ ప్రతినిధి, (విజన్ ఆంధ్ర): గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో మెసేజ్ లు పోస్టు చేసినా, ఇతరులు వాట్సాప్ లో పెట్టిన వాటిని ఫార్వార్డ్ చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని జనగామ రూరల్ సిఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా వాట్సాప్ ఫేస్బుక్,ట్విట్టర్,ఇన్ స్టాగ్రామ్ వంటి వాటిలో తప్పుడు మెసేజ్లు పెట్టరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా చూడాలన్నారు. అలా కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కల్గేలా ఎవరు ప్రయత్నించినా గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏదేని మాధ్యమాల్లో తప్పుడు మెసేజ్ లు ఎవరు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ గణేష్ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా చూడాలన్నారు.

# 'అటు సీజనల్ వ్యాధులు - ఇటు మందుల కొరత'

- రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తున్న ప్రభుత్వ దవాఖానల తీరు
- అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ఆరెకటిక సేవా సమితి అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ దవాఖానల్లో మందుల కొరత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని తెలంగాణ ఆరెకటిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ కార్ ఈశ్వర్ చౌదరి అన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండడంతో నిత్యావసర మందుల కొరత ఆందోళన కలిగిస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. బస్తీ దావఖనాల్లో కనీసం బీపీ టాబ్లెట్లు కూడా లేవని, ఎక్సరే కోసం వెళితే మెషిన్లు పనిచేయడం లేదంటూ ప్రైవేట్ హాస్పిటల్లకు పంపుతున్నారని వాపోయారు. గ్రామాల్లోంచి పొట్ట చేతబట్టుకుని బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చిన వారి జేబులకు ప్రయివేట్ హాస్పిటళ్లు చిల్లు పెడుతున్నాయని అన్నారు. నిత్యం వేలాదిమందికి వైద్యసేవలు అందించే ప్రభుత్వ దవాఖానలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. నగరానికి చెందిన ఒక రోగి గాంధీ దవాఖానలో ఖరీదైన 'బోటాక్స్' ఇంజక్షన్ కోసం సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నా మెయిల్ పెట్టాము రేపు, మాపు వస్తుంది అని గట్టిగా ప్రశ్నిస్తే బడ్జెట్ లేదని వైద్యులు నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందులు లేవని చేతులెత్తేయడంతో చేసేది లేక రోగులు ప్రైవేటు ఫార్మసీలకు వెళ్తున్నారన్నారు. డబ్బులు చెల్లించి మందులు కొనుగోలు చేస్తూ ఆర్థిక భారాన్ని మోస్తున్నారని అన్నారు. నెలల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో కనీసం మూడు నెలలకు సరిపడా మందులు బఫర్ స్టాక్‌గా పెట్టుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తున్నదని, ప్రైవేటు మెడికల్ షాపులకు లాభం చేకూర్చేందుకే మందుల సరఫరా నిలివేస్తున్నట్లా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ప్రైవేటు ఫార్మసీలను ఎందుకు కొనసాగిస్తున్నట్లు? మందులు సరఫరా చేయాల్సిన టిఎస్ ఎంఎస్ఐడీసీ ఏం చేస్తున్నట్లు? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రభుత్వ హాస్పిటల్లకు శాపంగా మారుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వ దవాఖానలు కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులపై ఆర్థిక భారం పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా అవార్డు పొందిన సరిత

## ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు గ్రామస్తులు

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర న్యూస్): మండల పరిధి లోని పిల్లోని గూడా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు సరితకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు రావడం తో ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధిలో పిల్లోని గూడా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సరిత రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు రావడంతో పాఠశాల గ్రామస్తులు ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్మాస్టర్ కిషోర్ గ్రామస్తులు కే నరసింహ జుర్కి రమేష్ పటేల్ పి.సుధాకర్.పి గోపాల్.పి .పోచయ్య పి.వెంకటేష్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

# వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 06,(విజన్ ఆంధ్ర): జర్నలిస్టు డే పురస్కరించుకొని శుక్రవారం మంచిర్యాల పట్టణంలో వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు రేణికుంట్ల స్వప్న,కార్యదర్శి రాచర్ల రజనీ,కోశాధికారి మల్యాల సంగీత,క్యాబినెట్ కోశాధికారి కేషెట్టి వంశీ కృష్ణ,రీజియన్ చైర్మన్ కాచం సతీష్,జోన్ చైర్మన్ ఐత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి - సిఐ శివ శంకర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06,(విజన్ ఆంధ్ర): జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా సిఐ.శివ శంకర్ ఆధ్వర్య ంలో దామరగిద్ద లోని రైతు వేదికలో హిందూ,ముస్లిం మత పెద్దలు,మంటపలా నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది.గణేష్ నవరాత్రి ఉత్సవాలులో భాగంగా గణేష్ శోభాయాత్ర సమయంలో విగ్రహాల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా పేట సిఐ శివశంకర్,దామరగిద్ద ఎస్సై రాజులు మాట్లాడుతూ నారాయణపేట మండలంలో ఇప్పటివరకు గణేష్ ఉత్సవాల సమయంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకపోవడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని భవిష్యత్తులో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా తమవంతుగా ఉత్సవ కమిటీలు పాత్ర పోషించాలని కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, నిమర్జనం అయ్యే వరకు ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తాం,సిఫ్ట్ ల వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు.ఉత్సవాలను ఒకరిపై ఒకరు పోటీ కోసం జరప వద్దని అందరూ కలిసిమెలిసి భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సిఐ విజ్ఞప్తి చేశారు.గణేష్ విగ్రహాల ఏర్పాటుకు మండపాల ఏర్పాటుకు ముందస్తుగా ఆన్లైన్ పోలీసు పోర్టల్లో అనుమతులు తీసుకోవాలని కోరారు.ఎక్కడ ఏ విగ్రహం ఏర్పాటు చేశారనేది పోలీసు వారి దృష్టిలో ఉంటే భద్రత కల్పించడం సులువు అవుతుంది,సెక్టార్ల వారీగా పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తారని తెలిపారు. మండపాల ఏర్పాటు సమయంలో నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలి. మంచి కరెంట్ వైర్ ఉపయోగించాలి, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం నీటి బకెట్స్,ఇసుక బకెట్స్,వంటివి అందుబాటులో ఉంచుకోవాలి,ఉత్సవ కమిటీ వారు అందుబాటులో ఉండాలి అని కోరారు. వివాదాస్పదమైన స్థలంలో మండపాలు ఏర్పాటు చేయొద్దు,రోడ్లపై ఏర్పాటు చేయొద్దు అని నిమర్జనం శోబాయాత్ర లో ఉపయోగించే వాహనం కండిషన్లో ఉండాలి,పిల్లలను శోభాయాత్ర వాహనాలు ఎక్కించవద్దు అని కోరారు. బానా సంచా నిషేదం. భక్తి పాటలు ప్రసారం చేయాలి, రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు పెట్టవద్దు అని విజ్ఞప్తి చేశారు.మట్టి గణేష్ ను ఏర్పాటు చేయడం పర్యావరణానికి మంచిది అని కోరారు.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు,తప్పుడు సమాచారంతో ఎవ్వరూ ఉద్రేకానికి లోనై చట్ట ఉల్లంఘనకు పాల్పడవద్దు, ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ మండపాలు నిర్వాహకులు హిందూ ముస్లిం మత పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు కృషి :బండారి లక్ష్మారెడ్డి



కాప్రా/కీసర, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): డాక్టర్. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని జి. ఆర్. రెడ్డి నగర్ లో నూతనంగా30 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్.పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏ.ఈ కీర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండలాధ్యక్షునిగా కిషోర్....



మానకొండూర్( సెప్టెంబర్ 6) (విజన్ ఆంధ్ర ప్రతినిధి) దండు సమ్మయ్య: ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా సుంకరి కిషోర్ ను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నట్లు సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మద్దెల రాజేందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల ఆటో కార్మిక సంఘం జేఏసీ మండల శాఖ అధ్యక్షునిగా కేశవపట్నం గ్రామానికి చెందిన సుంకరి కిషోర్, ఉపాధ్యక్షులుగా కొత్తగట్టు గ్రామానికి చెందిన పైడిపల్లి ప్రవీణ్, గద్దపాక గ్రామానికి చెందిన భూమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ముత్తారం గ్రామానికి చెందిన కనకం కుమార్, కోశాధికారిగా మొలంగూర్ గ్రామానికి చెందిన కన్నం సదానందం , ఆర్గనైజర్ గా కాచాపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి మధుకర్, సహాయ కార్యదర్శిగా ధర్మారం గ్రామానికి చెందిన సోలేటి వెంకటయ్య, మరి కొంతమందిని సభ్యులుగా నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా, తనపై ఎంతో నమ్మకం ఉంచి తనను ఆటో కార్మిక సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడుగా ఎన్నుకున్న మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఆటో కార్మికులకు కిషోర్ కృతజ్ఞతలు తెలిపి, సంఘం అభివృద్ధికి కార్మికుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం, ఇంచార్జ్,ఆ ధ్యక్షులు అంతగిరి సంపత్, మండలంలోని అన్ని గ్రామాల ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన హితమైన ఆర్గానిక్ ఆహారమే ఉత్తమమైనది

## రాష్ట్ర ఉత్తమ రైతు గోనె శ్యామ్ సుందర్ రావు



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 06,(విజన్ ఆంధ్ర): గతంలో మనం ఉపయోగించిన ఎరువులు (నాచురల్ కల్టివేశన్ ) ఉపయోగించాలని, రసాయన హితమైన ఆర్గానిక్ ఆహారంతోనే మన మన ఆరోగ్యం కాపాడబడుతుందని సీనియర్ రాజకీయ నాయకులు,రాష్ట్ర ఉత్తమ రైతు గోనె శ్యామ్ సుందర్ రావు అన్నారు.శుక్రవారం స్థానిక ఖండల్ వాల్ భవనంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోనె శ్యామ్ సుందర్ రావు మాట్లాడారు.ప్రస్తుతం ఎన్నో మెడికల్ కళాశాలలు ఏర్పడుతున్న ప్రాణాలు కాపాడటం సాధ్యం కాకపోవవచ్చని పేర్కొన్నారు. గత 20 ఏళ్ల క్రితం మంచిర్యాల లో ఐదు నుంచి పది మంది మాత్రమే వైద్యులు ఉండేవారని,కాని ఇప్పుడు వందల సంఖ్యలో వైద్యులు ఉన్నారని తెలిపారు. ప్రతిరోజు ఎన్నో రకాల జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు.ఎందుకు ఇలా జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం మనలో రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమని, దీంతో రోగాలు సైతం మనపై శాసించు తున్నాయన్నారు. కాబట్టి కేవలం మనం ఆహార నియమాలు పాటించడం ద్వారా అంటే రసాయన హితమైన ఆర్గానిక్ ఆహారం వల్లనే మన ఆరోగ్యవంతం గా జీవించవచ్చన్నారు. అనంతరం ఉత్సవ సమితి నిర్వాహకులు,వివిధ పార్టీల నాయకులు సైతం శ్యామ్ సుందర్ రావు ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దిపేశ్ రేన్వ,రవీందర్,భాస్కర్,తోట తిరుపతి,మోటపలుకుల తిరుపతి,కృష్ణ మూర్తి,ముత్యం కృష్ణ. తుల ఆంజనేయులు,మల్యాల శ్రీనివాస్,మధు,శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

# “నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించడం జరుగుతుంది





మహబూబాబాద్, సెప్టెంబర్.06: శుక్రవారం రోజున గౌరవ ప్రధానమంత్రి శ్రీయుత నరేంద్ర మోడి “జల్ సంచయ్ జల భగీదరి” కార్యక్రమమును online ద్వార ప్రారంభం చేశారు. “జల్ సంచయ్ జల భగీదరి” కార్యక్రమము గుజరాత్ ప్రభుత్వము, జల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారముతో ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమములో భాగముగా “నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని తద్వారా ఇవి వర్షపు నీటిని సంరక్షిస్తాయి దీర్ఘకాళిక నీటి స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని” తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసుధన్ రాజు, గ్రామిణాభివృద్ధి శాఖ, అడిషనల్ డి.ఆర్.డి.ఓ., శాంతకుమారి, డి.డి., భూగర్భ జల శాఖ వి.సురేశ్, , పంచాయతి రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం”పదిలం”

## బియన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, పరిసరాల పరిశుభ్రతకు కాలనీ సమక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు బాధ్యతయుతంగా వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త ఎక్కడికక్కడ పడి వేయకుండా జిహెచ్ఎంసి చెత్త సేకరణ సిబ్బందికి(స్వచ్ఛ ఆటోల నిర్వహణకు) అందజేయాలని బియన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో చెత్తాచెదారుల వల్ల తీవ్ర ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి డీఈ లావణ్యతో కలిసి కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తక్షణమే చెత్త కుప్పలను తొలగించాలని సంబంధిత సిబ్బందికి కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్,భరత్, జిహెచ్ఎంసి జవాన్ రామచంద్రయ్య,ఎస్ ఎఫ్ ఏ గోవర్ధన్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# భోసి వరసిద్ధి వినాయకుని దర్శనానికి భక్తులకు స్వాగతం

### – విడిసి అధ్యక్షుడు ఉత్తమ్ బాలే రావు



తానూర్, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో శనివారం రోజు నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీ వరసిద్ధి క్రర వినాయకుని దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు,ఈ సందర్భంగా విడిసి అధ్యక్షుడు ఉత్తమ్ బాలేరావు భక్తులను స్వాగతం సుస్వాగతం అన్నారు,ప్రతి ఏడాది వినాయకుడి దర్శనానికి వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర సహా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తుల సౌకార్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన వెల్లడించారు.భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఎస్.ఎస్ డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయబడిందని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ సహకారంతో ఈ ప్రసారం ఏర్పాటు చేసినట్టు విడిసి సభ్యులు తెలిపారు,గణేష్ మండలి తరఫున భక్తులందరికీ స్వాగతం తెలియజేశారు,ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిచడం జరుగుతుందని,రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు..

# పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే మట్టి గణపయ్యనే కొలుద్దాం

### ఇంటింటా మట్టి గణపయ్యలని పూజించండి

### మట్టి వినాయక ప్రతిమలను అందజేసిన రామకృష్ణారెడ్డి



రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర న్యూస్): పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే మట్టి గణపయ్యలని పూజించాలని రామకృష్ణారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండలో శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీవాసులకు వినాయక మట్టి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేట మణికొండలో వినాయక మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వినాయకుడి భక్తులకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేసి భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టి ప్రతిమలు పంపిణీ చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్ధులు శ్రీరాములు నాయకులు రాజి రెడ్డి , ఏర్పుల కుమార్, శ్రవణ్, ఘంఘధర్, ఆరిఫ్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారు

### యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలి

### కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ కి సంబంధించి అన్ని మోర్చాల కార్యశాల శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనీ దళిత, గిరిజన, బీసీ తేడా లేకుండా అందరూ బీజేపీ సభ్యులుగా చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ పిలుపునిచ్చారు. ప్రతి మహిళను కలిసి బీజేపీ గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ అన్నారు. మైనారిటీల బీజేపీ కి మద్దతు పలుకుతున్నారనీ వారి దగ్గరకు వెళ్ళి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి నాయకులు ఆయా మండలాల మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు

**మౌలిక సౌకర్యాల కల్పన కోసం చర్యలు చేపడుతున్నాం**

**ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందిస్తున్న సామాగ్రి సద్వినియోగం కావాలి**

**ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శశాంక్**





రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర న్యూస్): భవిత కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పన కోసం అనేక చర్యలు చేపడుతున్నామని జిల్లా పాలనాధికారి శశాంక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలోని శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మెజిస్టేజ్ అధికారి శశాంక ప్రభుత్వ పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల శంషాబాద్ పాఠశాలలో ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని సందర్శించారు. భవిత కేంద్రాలలో హాజరవుతున్న ప్రత్యేక అవసరాలు కల విద్యార్థుల ప్రగతి, భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కల విద్యార్డులకు ప్రభుత్వం అందిస్తున్న వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలు,ఆర్టిఫీషియల్ లింబ్స్, స్పీఎచింగ్ థెరపీ, ఫిజియోథెరపీ సంబంధించి విషయాలు ప్రత్యేక అవసరాలు కల విద్యార్డులను బోధించే ఐఈఆర్పి టీచర్స్ తో మాట్లాడి తెలుసుకున్నారు. శంషాబాద్ భవిత సెంటర్ అభివృద్ధి కోసం దాతలు చేసిన సహాయాన్ని ప్రశంసించారు. తదనంతరం ప్రత్యేక అవసరాలు కల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్డులకు స్పీచింగ్ థెరపీ కోసం ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని దానికి సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారి ని ఆదేశించారు. తదనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శంషాబాద్ పాఠశాలలో సందర్శించి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సంభాషించారు.పాఠశాలలో ఉన్న వసతుల కల్పనపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశిందర్ రావు, మండల తహసీల్దార్ కే. రవీందర్ దత్ , మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, కొత్తూర్ మండల విద్యాధికారి,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కిష్టారెడ్డి ఉన్నారు.

# ఘనంగా కుడా చైర్మన్ పుట్టిన రోజు వేడుకలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 6 ( విజన్ ఆంధ్ర ): ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఇనగాల యువసేన ఆధ్వర్యంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 55వ పుట్టిన రోజు వేడుకలను సుబేదారి లోని ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 200 మంది అభిమానులు రక్తదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన శ్రీమతి ఇనగాల అవంతి రెడ్డి, డా.పాఖాల్ వివేకానంద రెడ్డి మరియు డా. అనీష్ రెడ్డి భీమిడి, డా.పాఖాల్ సాకేత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో చికిత్స పొందుతున్న బాదితులను పరిశీలించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో 300 మంది పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణ కు సన్మానం



కామారెడ్డి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారుడు గండి మాసానిపేట్ లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు గాను కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ మరోక వైపు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన వెంకటరమణ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకోవడం ఉపాధ్యాయ లోకానికే గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా శాలువా,మెమెంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనీల్ కుమార్,జమీల్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.


# భోసి వరసిద్ధి వినాయకుని దర్శనానికి భక్తులకు స్వాగతం

### -విడిసి అధ్యక్షుడు ఉత్తమ్ బాలే రావు

తానూర్, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో శనివారం రోజు నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీ వరసిద్ధి క్రర వినాయకుని దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు,ఈ సందర్భంగా విడిసి అధ్యక్షుడు ఉత్తమ్ బాలేరావు భక్తులను స్వాగతం సుస్వాగతం అన్నారు,ప్రతి ఏడాది వినాయకుడి దర్శనానికి వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర సహా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తుల సౌకార్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన వెల్లడించారు,భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఎస్.ఎస్ డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయబడిందని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ సహకారంతో ఈ ప్రసారం ఏర్పాటు చేసినట్టు విడిసి సభ్యులు తెలిపారు,గణేష్ మండలి తరఫున భక్తులందరికీ స్వాగతం తెలియజేశారు.ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిచడం జరుగుతుందని,రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు..

## న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ ను కలిసిన గోసంఘీ సంఘం నాయకులు



నిజామాబాద్, సెప్టెంబర్ 06:( విజన్ ఆంధ్ర ) : గోసంఘీ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుని కలిసి గత 30 సంవత్సరాల నుండి మా కులానికి చెందని వ్యక్తులు గోసంగి కుల ధృకెరణ పత్రం తీసుకొని తీవ్ర అన్యాయం చేస్తున్నారని 2016 నుండి ఈ విషయం అన్ని మండలాల తహసీల్దార్లకు, తెలిపామని జిల్లా కలెక్టర్ ను కలిసి వారు తీసుకున్న కుల దృవీకరణ పత్రం రద్దు చేయాలని కోరామన్నారు.డి ఎల్ ఎస్ సి కమిటీ ఏర్పాటు చేసి నిజనిర్ధారణ చేయాలని కోరామని ఇప్పటి వరకూ ఆ కమిటీ ఏర్పాటు చేయలేరని కలెక్టర్కి చెప్పడం జరిగిందన్నారు.ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించి డి ఎల్ ఎస్ సి కమిటీ ఏర్పాటు చేస్తానని చెప్పారన్నారు.డి ఎల్ ఎస్ సి కమిటీ ఏర్పాటు చేయమని కలెక్టర్ అదనపు కలెక్టర్కి ఆదేశాలు జారీ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ సి ఉపకుల రాష్ట్ర అధ్యక్షుడు నిరగొండ బుచ్చన్న గంధం రాజేష్ లు పాల్గొని డి ఎల్ ఎస్ సి కమిటీ కి పూర్తిగా సహకరిస్తామని కలెక్టర్కి అదనపు కలెక్టర్కి చెప్పారన్నారు.అనంతరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో ప్రెస్ మిట్ నిర్వహించి జిల్లా అధ్యక్షులు సుంకర పల్లి సాయన్న, గౌరవ అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమ సాధకాభాదలను విన్న తరువాత తప్పకుండ న్యాయం చేస్తానని చెప్పారన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కోశాధికారి ధర్మపురి, ఉపాధ్యక్షుడు బాలయ్య,.కార్యదర్శి లు వెంకటేష్ రాజన్న మల్లేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం...

**సేవలను వినియోగించుకోవాలి...**

**మండల ప్రత్యేక అధికారి నాగార్జున...**





మనకు ( సెప్టెంబర్ 6) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నాయని మండల ప్రత్యేక అధికారి నాగార్జున అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి నాగార్జున మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా,గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టిక ఆహార అందిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవకాన డాక్టర్ సురేష్, అంగన్వాడి సూపర్వైజర్ స్రవంతి, గ్రామ ప్రత్యేక అధికారి మల్లేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు శోభ, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పుష్ప, అమృత, అంగన్వాడి ఆయాలు మహిళలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

### హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులుగా దీపేశ్ రేన్వ నియామకం



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 06,(విజన్ ఆంధ్ర) : హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హిందూ ఉత్సవాల్లో కులమాతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ పాల్గొనాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు దీపేశ్ రేన్వ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఖండేల్ వాల్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు ప్రతి మండపం వద్ద భక్తి శ్రద్ధల తో నియమాలు పాటించాలన్నారు. ప్రతిష్టాపన మొదలుకొని,నిమజ్జనం చేసే వరకు సనాతన హిందూ ధర్మ భక్తి పాటలను మాత్రమే వినిపించాలని కోరారు. ఉత్సవ సమితి కమిటీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.నేటినుంచి కొలువు దీరనున్న వినాయక విగ్రహా మండపాల వద్ద మున్సిపల్ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలని,పోలీసు అధికారులు భద్రత కల్పించాలని కోరారు.అంతే కాకుండా ప్రతి మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు. వినాయక ఉత్సవాలను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు గా నియమించినందుకు అందరి సహాయ సహకారంతో పూర్తి స్థాయిలో నా కర్తవ్యంను నిర్వహిస్తానని అన్నారు. దీపేశ్ రేన్వ ను శాలువతో సన్మానించారు.ఈ సమావేశంలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి రవీందర్,కోశాధికారి ముత్యం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



కారేపల్లి,సెప్టెంబర్06(విజన్ ఆంధ్ర) : తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని,బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు.వరి,పత్తి,మిర్చి కూరగాయల వివిధ రకాల పంటలు వందలాది ఎకరాలలో దెబ్బతిని కొట్టుకొని పోయి ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి. ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిందనిదీనిని తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గుర్తించి పంటల సర్వే జరిపి నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మండల తాసిల్దార్ ఎన్ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్,కావేటి నాగేశ్వరరావు, శివయ్య, లక్ష్మణ్, మంగీలాల్,తదితరులు పాల్గొన్నారు.

# కొణతం దిలీప్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి డిమాండ్.**



నేరేడుచర్ల సెప్టెంబర్ 06 విజన్ ఆంధ్ర : ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సుమారు పదేళ్లు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర డిజిటల్ మీడియా డైరెక్టర్గా నిబద్ధతతో, పనిచేస్తున్న తెలంగాణవాది కొణతం దిలీప్ను అక్రమంగా అదుపులోకి తీసుకున్నపోలీసులు తీరుని తీవ్రంగా ఖండిస్తున్నామని హుజూర్ నగర్ నియోజక వర్గ సోషల్ మీడియా విభాగం డిమాండ్ చేసింది.నేరేడుచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో,అన్నారు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహా రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నకిలీ వార్తలు సృష్టించి , తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా కొన్ని మీడియా సంస్థలు , యూట్యూబ్ ఛానెల్స్, పై ఫేక్ న్యూస్ వ్యాప్తిని నిరోధించడానికి ఒక ఫ్యాక్ట్ చెక్ యూనిట్ను నెలకొల్పి వేలాది ఫేక్ న్యూస్కు అడ్డుకట్ట వేస్తున్నాడనే నెపంతో , ప్రజా పాలన ముసుగులో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ పాలన పనితీరుపై, తనదైన శైలి తో ప్రజలను జాగృతం చేస్తూ, ఇచ్చిన హామీలు , చేస్తున్న ప్రచార ఆర్బాటాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ, ప్రజల్లో చెతన్యం తీసుకొస్తున్నాడనే అక్కసుతో ఈ అంశాలను జీర్ణించుకొలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటు అని , గతంలోనే ఒక అక్రమ కేసు పెడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిన సంగతి మరవొద్దని, అరెస్టు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ కొనతం దిలీప్ ఇంటి నుంచి ఎలాంటి కారణం చెప్పకుండా బలవంతంగా తీసుకు వెళ్లిన పోలీసుల వైఖరి కి మండిపడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు ఉన్నాయి మమ్మల్ని ఏ వివరాలు అడగొద్దు అన్న పోలీసుల వ్యవహార శైలికి, ప్రజాపాలన పేరుతో ఖాకీదౌర్జన్యమేంటని మండిపడ్డారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యల్. నాగార్జున, సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, ఇంజమూరి శంకర్, కొత్త నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి

**ఎంపీడీవో కృష్ణ ప్రసాద్**





మానకొండూర్( సెప్టెంబర్ 6) విజన్ ఆంధ్ర ప్రతినిధి దండు సమ్మె అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నాయని, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, మొలంగూర్, కన్నాపూర్, ఎరడపల్లి , చింతలపల్లె, కేశవపట్నం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, అంగన్వాడి కేంద్రాల్లో మహిళలకు శ్రీమంతం చిన్నారులకు అన్న ప్రసన్న అక్షరాభ్యాసన కార్యక్రమం నిర్వహించి, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి నాగార్జున, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా,గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టిక ఆహార అందిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కాసగోని ప్రభాకర్, మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్, పల్లె దవకాన డాక్టర్ సురేష్, అంగన్వాడి సూపర్వైజర్లు కవిత, స్రవంతి, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు శోభ, స్వరూప, సుభద్ర, రాజమణి, కాంత, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పుష్ప, అమృత, అంగన్వాడి ఆయాలు మహిళలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

**సమయానికి కార్యాలయానికి రాని అధికారులు**

**ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను సైతం పట్టించుకోని అధికారులు**

**కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లను ఆకస్మికంగా సందర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయ అధికారులపై జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు అని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిల్ లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్ కార్యాలయాల్లో ప్రజలు తమ అవసరాల దృష్ట్యా వెళ్ళినపుడు కార్యాలయాల్లో అధికారులు ఎవరు అందుబాటులో ఉండకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో ఉదయం 11:00 గం.లు అయినప్పటికీ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గాజులరామారం డిసి మల్లారెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహంతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అదే విధంగా కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు రెండు జంట సర్కిల్ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ అందుబాటులో ఉండడం లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పక్కన పెడుతున్నారని అన్నారు..ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు రోజుకు 18 గంటలు పనిచేస్తే, ఇక్కడి అధికారులు మాత్రం నిద్రపోతున్నారని విమర్శించారు.మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు ఇంకా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయమే చెత్త కుప్పగా మారింది. తమ ఇల్లు చక్కదిద్దుకోనోళ్ళు ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమయంలో ఆయన వెంట కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బైరి ప్రశాంత్ గౌడ్ ,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాయకులు బుచ్చిరెడ్డి, ఇందిరా, మల్లం శ్రీనివాస్ గౌడ్, యాం సాగర్, గూడ రామకృష్ణ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో దెబ్బతిన్న పంటలు,

**ప్రాథమిక అంచనా వివరాలు ప్రభుత్వానికి పంపడం జరిగినదని**

**జిల్లా వ్యవసాయ అధికారి సురేష్**



ములుగు సెప్టెంబర్ 06, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మూడు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరి పంట నీటిలో మునిగిపోవడం, ఇసుక మేటలు వేయడంతో రైతులు వరి పంట కోల్పోయారు. వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులను అన్ని విధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వం నివేదికలు కోరినదని, జిల్లాలో సెప్టెంబర్ మొదటి వారంలో భారిగా కురిసిన వర్షాలకు గోవిందరావుపేట మండలంలో 485 రైతులకు చెందిన 610 ఎకరాల వరి పంట దెబ్బతినగా, తాడ్వాయి మండలంలో 625 రైతులకు చెందిన 900 ఎకరాలు, ఏటూరునాగారం మండలంలో 20 రైతులకు చెందిన 30 ఎకరాల వరి పంట, జిల్లా లో మొత్తం1130 రైతులకు చెందిన 1540 ఎకరాలాలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ప్రభుత్వానికి పంపడం మైనదని జిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తిరణ అధికారి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

## క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యసాధన సులభం

**సిద్ధార్థ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణారెడ్డి, కూర జయదేవ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు తమ లక్ష్యసాధనలో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో కష్టపడితే లక్ష్యం సులభం అవుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిష్టారెడ్డి, కూర జయదేవ్ లు అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేరెంట్ గెస్ట్ గా అలీముద్దీన్, కళాశాల పూర్వ విద్యార్థి అతిధిగా డాక్టర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని జగద్గురువుగా నిలపాలంటే అందరూ కూడా దేశభక్తి సామాజిక సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. ఈనాడు అగ్రస్థానంలో కొనసాగుతున్న అమెరికా అన్ని రంగాలలో భారతీయులు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. సంకల్ప బలం ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని వారు స్పష్టం చేశారు. దానికి మన ముందు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల గౌరవాన్ని నిలుపుతూ, వారి ఆశలు, ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**జిల్లా కలెక్టర్ దివాకర**



ములుగు సెప్టెంబర్ 06 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్స్‌లో బాల సదనం బాలికలకు, అంగన్‌వాడీ టీచర్లకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడు మీ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా శుభం కలిగేలా ఆశీర్వాదం ఉండాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటినుండి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలని అన్నారు. మట్టి వినాయకులు పెడితే ఆశీర్వాదం పుణ్యం ఎక్కువ ఉంటుందని, అందరూ మట్టి వినాయకులు పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణ లత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్ కావ్య, చిల్డ్రన్స్ హెూం సూపరింటెండెంట్ సుమతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి కృష్ణవేణి, ఏవోటీలు, చిల్డ్రన్‌హెూమ్ బాలికలు పాల్గొన్నారు.

# కొలువు ధీరనున్న గణనాథుడు

**మండపాల వద్ద భారీగా ఏర్పాట్లు.**

**గణేష్ ఉత్సవాలపై పోలీసుల ప్రత్యేక నిఘా**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 6.గణేష్ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు నిజామాబాద్ జిల్లా ముస్తాబయింది. గణేష్ ప్రతిమలను ఏర్పాటు చేసేందుకు మండపాల వద్ద భారీగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి ఇంటిలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని భక్తితో పూజిస్తారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా మట్టి గణపతి లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీ పీ ఆదేశాల మేరకు శాంతి కమిటీ సమావేశాలను ఏర్పాటు చేశారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మతసామరస్యాన్ని కాపాడుకునే విధంగా పండుగలు నిర్వహించుకోవాలని పోలీసు అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి గణపతులనే ప్రతిష్టించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ మేరకు గురువారం మట్టి గణపతి లకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద విద్యుత్ దీపాల అలంకరణ, ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా అలంకరణ చేపట్టారు. గణేష్ పండుగను పురస్కరించుకొని మార్కెట్లలో కూరగాయలు ,పూజ సామాగ్రి కోసం పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నారు. దీంతో మార్కెట్లు జనసందడిగా మారాయి. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకునే విధంగా పోలీస్ శాఖ పలు ఆంక్షలు విధించింది. పోలీసులు విధించిన నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా పోలీసు అధికారులు హెచ్చరించారు. మండపాల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. గణేష్ విగ్రహాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుండి గణేష్ ప్రతిమలను తరలించేందుకు భారీ క్రేన్లను ఏర్పాటు చేసుకున్నారు. వివిధ రూపాలలో వినాయకుడు భక్తులకు దర్శన భాగ్యం కలిగే విధంగా విగ్రహాలను తయారు చేశారు. ప్రతిరోజు రాత్రి పూజలు జరిగే విధంగా, విద్యుత్ దీపాల అలంకరణతో మండపాలను తయారు చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 8 అంగుళాల మట్టి గణపతులను అందించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణపై పాఠశాలలు, కళాశాలలో కిస్ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసే విధంగా పోస్టల్ ప్రదర్శన బస్టాండ్లలో హెూర్డింగ్ లను ఏర్పాటు చేసి కళాజాత కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు మట్టి వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అధికారులు సూచించారు. నిజామాబాద్ జిల్లా సరిహద్దులో గల మహారాష్ట్రలో పాలాజ్ వద్ద ఏర్పాటు చేసే చెక్క గణపతి ఎంతో ప్రసిద్ధి చెందింది. నిజామాబాద్ జిల్లా నుండి ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు బాలాజీ గణేష్ కు వెళ్లి అత్యంత భక్తిశ్రద్ధలతో దేవున్ని పూజిస్తారు. బాలాజీ గణేష్ మాదిరిగానే నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండలం దొంకేశ్వర్ గ్రామంలో 2018 నుండి చెక్క గణపతిని ప్రతిష్టిస్తున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా దొంకేశ్వరులో చెక్క గణపతిని ఏర్పాటు చేసేందుకు అంత సిద్ధం చేశారు. చెక్క గణపతి కోసం నిర్మల్ జిల్లా సిద్దాపూర్ లో ప్రత్యేకంగా తయారు చేయించారు.. భక్తి పరవశం ప్రతిబింబించే విధంగా ప్రథమ పూజ్యనీయుడు గణపతి దేవుడు భక్తుల నుండి 11 రోజులపాటు పూజలు అందుకోనున్నారు. ఈ 11 రోజులపాటు కొందరు ఉపవాస దీక్షలతో గణనాథున్ని కొలుస్తారు. సాంప్రదాయం ప్రతిబింబించే విధంగా గణేష్ ఉత్సవాలు ప్రత్యేక ఘనంగా జరుపుకుంటారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం వరకు పోలీసుల నిరంతర నిఘా కొనసాగుతుంది. సమస్యాత్మక ప్రాంతాలతో పాటు, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘాలను ఏర్పాటు చేశారు. పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. రాత్రులలో గస్తీ దళాలను ఏర్పాటు చేసి నిరంతరా నిఘా కొనసాగిస్తారు. ప్రత్యేక సీసీ కెమెరాల పర్యవేక్షణలో



ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. గణేష్ విగ్రహాలను తీసుకెళ్లి ఎందుకు నిర్వహించే ర్యాలీ సందర్భంగా భారీ వాహనాలు నగరంలోకి రాకుండా దారి మళ్లిస్తారు. ఇందుకోసం ప్రత్యేక రూట్ మ్యాప్ ను ఏర్పాటు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో పోలీస్ నిఘా కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బందిని అప్రమత్తం చేశారు.

# రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు పనిచేయాలి..**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పని చేయాలని కుప్పుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ డివిజన్లలో చేపడుతున్న రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో చేపడుతున్న రోడ్ల పనులతో పాటు భారీ వర్షాలతో కొట్టుకుపోయిన రోడ్డులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

# బియన్ రెడ్డి నగర్ డివిజన్లో అంధకారాన్ని పారదోలండీ.....!!

**జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ డీసీ డాక్టర్ తిప్పర్తి యాదయ్యకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల వినతి**



ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అనేక కాలనీలో విద్యుత్ లైట్లు లేక అంధకారంలో అలమటిస్తున్నామని, రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించాలంటే అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధిదీపాలు లేక కాలనీవాసులు అంధకారంలో ఉంటున్నామని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్యతో కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో నెలకొన్నటువంటి అనేక సమస్యలపై కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డీసీకి విన్నవించారు. వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీసీ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ ఏఈ జగన్నాథం, కాలనీ అధ్యక్షులు చిత్రాంజన్,శశికాంత్,విజయ్ కుమార్,కుమార్,పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్,విష్ణువర్ధన్ రావు,విష్ణువర్ధన్ రెడ్డి,చందు, శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 61 డివిజన్ కార్పొరేటర్ ఏలకంటి రాములు అకాల మరణం

**నివాళులర్పించిన బల్దియా కమీషనర్.**



వరంగల్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : అకాల మరణం చెందిన 61 డివిజన్ కార్పొరేటర్ ఏలకంటి రాములు కుటుంబసభ్యులను ఓదార్చిన బల్దియా కమీషనర్ డా అశ్విని తానాజీ వాకడే ఆయన భౌతిక కాయం పైన పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు నివాళులు అర్పించిన వారిలో కార్పొరేటర్ లు విజయ శ్రీ రజాలి ఇమ్మడి లోహిత తదితరులు ఉన్నారు.

# వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలి

**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**

వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని పదో వార్డులోని వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మహబూబ్ నగర్ లోని పబ్లిక్ హెల్త్ ఈ.ఈ విజయ్ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1. 50 లక్షల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు గత 1997వ సంవత్సరంలో నిర్వహించబడింది. దాదాపు 5 వార్డులకు అందుబాటులో వస్తుంది. ఈ వాటర్ ట్యాంక్ నీటి లీకేజ్ తో పాటు రెండు ఫీల్డర్లు మాత్రమే పగలు వచ్చినయి. తమరు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వాటర్ ట్యాంక్ ను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జి బురమోని రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హాలియాలో బాలికల కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోర్ర శంకర్ నాయక్**



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్06(విజన్ ఆంధ్ర) : హాలియా పట్టణంలో బాలికల కాలేజీ హాస్టల్ ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోర్రా శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ లో ఆ సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పట్టణ ప్రాంతమైన హాలియా కేంద్రంలో కాలేజీ బాలికల వసతి గృహం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.హాలియా పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కాలేజ్, ప్రవేట్ డిగ్రీ, జూనియర్ కాలేజ్ వోకేషనల్ కాలేజ్, ఐటిఐ కాలేజ్ లో అధిక సంఖ్యలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు వీరికి వసతి గృహం లేక ఇంటి దగ్గర నుంచి ట్రావెల్ చేయడంలో అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు దేవరకొండ నియోజకవర్గం లో రెండు గిరిజన బాలికల హాస్టల్ ఉన్నాయని నల్లగొండ పట్టణంలో రెండు గిరిజన బాలికల హాస్టల్స్ ఉన్నాయని వీటిలో ఒకటి గిరిజన ఎస్టీ కాలేజ్ బాలికల హాస్టల్ హాలియాకు తీసుకోరవలని,తద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర రాజు నాయక్ నేనావత్ అశోక్ నాయక్, మంత్రి భాయ్,చిట్టి, హరి నాయక్, శ్రీరాములు నాయక్, ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు అరగంట కేటాయించండి

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రతి ఆదివారం ఒక అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ ఏ.బీ బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మికతనికి చేశారు. విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి అల్పాహారం స్వయంగా వడ్డించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని దోమల నివారణ పరిసరాల పరిశుభ్రతకు విద్యార్థులు అందరూ ప్రతి ఆదివారం ఒక అరగంట కేటాయించి పరిసరాలు శుభ్రపరచుకోవాలని అన్నారు. నిలువ నీటిలో డెంగ్యూ , మలేరియా, టైఫాడ్, చికెన్ గున్యా కారకులైన దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని వాటి నివారించడానికి వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో నిలువ నీరు లేకుండా చూసుకోవడం ఒక్కటే మార్గమని అని అన్నారు. విద్యార్థులను వసతి గృహం దాబా పైకి తీసుకెళ్లి వాటర్ ట్యాంక్ లో ఎక్కువ రోజులు నిలువ నీరు ఉండడం వల్ల నాచు పేరుకుపోయి దోమలు గుడ్లు పెట్టడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు స్వయంగా చూపించారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ సామాన్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, సీసాలు, తదితరుల సామాన్లు ఆరు వేటగాని మిద్దె పైన గాని పడేయటం వల్ల వాటిలో వర్షపు నీరు చేరి వారం రోజులు అలాగే ఉండిపోతే డెంగ్యూ , చికెన్ గున్యా , మలేరియా వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని వాటి వల్ల విష జ్వరాల బారిన పడవలసి వస్తుందని అన్నారు. అందుకని ప్రతి విద్యార్థి కూడా ప్రతీ ఆదివారం ఒక అరగంట కేటాయించి పరిసరాల పరిశుద్ధతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు విద్యార్థులకు విష జ్వరాలకు సంబంధించిన ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారికి ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూపకారంగా నాణ్యమైన వేడి భోజనం అందించాలని వంటగది పరిసర ప్రాంతాలు ప్రతిరోజు శుభ్రపరచాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ ఆంజనేయులు వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి

**- బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్క కృష్ణ**



షాబాద్:సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో శుక్రవారం షాబాద్ మండల బీసీల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేయాలని,స్థానిక సంస్థల్లో 23 శాతం నుంచి 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం షాబాద్ మండలం బీసీల ఐక్యవేదిక సభ్యులందరూ తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సింలు,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం,ప్రధాన కార్యదర్శి మాసయ్య,గౌడ సంఘం అధ్యక్షులు వెంకటేష్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య,బిజెపి మండల అధ్యక్షులు కిరణ్,కేసారం చెన్నయ్య,ఎంపిటిసి చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్,కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్,మల్లారెడ్డి గూడ మాజీ సర్పంచ్ జంగయ్య,కమ్మరి శీను,గంధం గౌరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలి

**వ్యవసాయ రుణ మాఫీ కాని రైతులు దరఖాస్తులు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం నుండి పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి, ఘనపూర్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గనప సముద్రం రిజర్వాయర్, కర్నెతాండా, గోపాలపేట మండలంలో పర్యటించారు. వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోండి. పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల నుండి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ దరఖాస్తు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడిన కలక్టర్ రైతులు ఆందోళన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన 25 మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉందని వ్యవసాయ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేయించాలనీ జి.సి.డి. ఓ శుభలక్ష్మీనీ కలక్టర్ ఆదేశించారు. ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయిన నేపథ్యంలో కలక్టర్ విద్యాలయాన్ని సందర్శించారు. డెంగ్యూ నమోదు కావడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో శుభ్రత చేయించాలని, నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ఎందుకు వస్తాయి అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర**

**టిపా స్కానింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.**



ములుగు సెప్టెంబర్ 06, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు. ముందుగా వర్షాకాలం కొనసాగుతున్నందున ఈ కాలంలో వచ్చే వ్యాధులకు సంబంధించిన కార్యక్రమం పైన సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ నీ ప్రస్తుత డెంగ్యూ కేసులు మలేరియా కేసులు ఎక్కడ నమోదవుతున్నాయి వాటిని ఏ విధంగా పర్య వీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ని కేసులు ఉన్నవి ఇకముందు ఏవిధంగా కార్యాచరణ తయారు చేసుకుంటున్నారని సమీక్షించగా, జిల్లాలో ప్రతి గ్రామంలో ఆశా ద్వారా అవగాహన కార్యక్రమం ఇంటింటి లార్వా సర్వే వైద్యాధికారుల మెడికల్ క్యాంప్స్ గ్రామపంచాయతీలచే సానిటేషన్ యాక్టివిటీ చేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం అయిన అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ ని షుగర్ బీపీ క్యాన్సర్ పాలియేటివ్ కేర్ ఎల్డర్లికేర్ కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 16 వేల మంది బీపీ మందులు వాడుతున్నట్టు 4000 మంది షుగర్ మాత్రలు వాడుతున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఇతర ప్రోగ్రామ్స్ అయినా మాత శిశు సంరక్షణ కార్యక్రమం,పిల్లల టీకా కార్యక్రమాలను కూడా సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్లను కలెక్టర్ సమీక్షించడం జరిగింది. డి ఎం అండ్ హెచ్ ఓ అన్ని ప్రోగ్రామ్స్ పైన వివరంగా కలెక్టర్ కు తెలియపర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతుంది దానికి గల కారణాలను విశ్లేషించాల్సిందిగా రిపోర్ట్స్ సంబంధిత వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు. ఈ సమావేశం లో డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డాక్టర్ భవ్యశ్రీ లు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి.



నిర్మల్ సెప్టెంబర్ 06 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : కుబీర్ మండలం జుమ్డా గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన రాజుర గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సుమారు రెండు లక్షల 50వేల రూపాయల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రాజుర గ్రామానికి సందర్శించి గ్రామంలోని కుల సంఘ సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా కులసంఘ పెద్దలు సోదరులు గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డికి సన్మానం చేశారు. అనంతరం తమ కుల సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్కకు,ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డికి కుల సంఘ సోదరులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ చవాన్,తూము రాజేశ్వర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్**

**- శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఫైడే డ్రై డే**



చేవెళ్ల, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఫైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ హాజరై మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితో వర్షానికి నీరు నిచిన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్ కుమార్, మున్సిపల కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వాణి ప్రకాష్, మేనేజర్ అంజన్ కుమార్, ఏఈ సాయి కిషోర్, మెడికల్ ఆఫీసర్ రేవతి రెడ్డి, ప్రశాంతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను మరింత విస్తృతం చేస్తాం..



సూర్యాపేట సెప్టెంబర్ 06:(విజన్ ఆంధ్ర) : భారతదేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను మరింత విస్తృతం చేస్తామని బ్యాంక్ మేనేజర్ ఉదయగిరి కల్పన అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా 119 వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మాట్లాడారు .ఖాతాదారుల మనలను పొందడమే కాకుండా భారత దేశంలోనే అతిపెద్ద మొట్టమొదటి బ్యాంకుగా రూపాంతరం చెందిందన్నారు. మిగతా బ్యాంకుల కన్నా కూడా ఫిక్స్ డిపాజిట్ లపై అధిక వడ్డీ ఇస్తున్నామని దీన్ని బ్యాంకు ఖాతాదారులు, సీనియర్ సిటిజెన్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అది తక్కువ వడ్డీతో గృహ ,వాహన పర్సనల్ లోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం బ్యాంకు ఖాతాదారులను శాలువాలతో సన్మానించి బొకేలు అందజేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ నాగేశ్వరరావు, క్రెడిట్ మేనేజర్ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ క్లర్క్ కావ్య క్యాషియర్ దివ్యవాణి, అటెండర్ శీను ,బ్యాంక్ ఖాతాదారులు ఆఖరపు ఉపేందర్ , బ్రాహ్మణపల్లి మురళీధర్ గుప్తా ,పోలా నరసింహారావు ,పందిరి మల్లేష్ గౌడ్, సైదులు గౌడ్ ,హరి ,బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# బస్తి దావఖానాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : బస్తీ దావఖానల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి వెన్నెలగడ్డ లోని బస్తీ దవాఖానా లో నెలకొని ఉన్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే ప్రాంతాలలో బస్తీ దవాఖానాల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రత్యేక నిధులు కేటాయించి బస్తీ దవాఖానాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సమావేశంలో పిహెచ్ సి డాక్టర్లు స్వర్ణలత, మాధవి, విజయ లలిత, అమృత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులే శ్రేయస్కరం

**- మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి**



చేవెళ్ల,సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): పర్యావరణ హితానికి ఉపయోగపడే మట్టి గణపతులే శ్రేయస్కరమని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి గణపతుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకట రామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వాణి ప్రకాష్, మేనేజర్ అంజన్ కుమార్, ఏఈ సాయి కిషోర్, మెడికల్ ఆఫీసర్ రేవతి రెడ్డి, ప్రశాంతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు పున్నంచంద్ కు చిరు సత్కారం



బూర్గంపహాడ్, సెప్టెంబర్ 06 (విజన్ఆంధ్ర): బూర్గంపహాడ్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పున్నంచంద్ ప్రస్తుత మీడియాలో కొందరి పోకడలు నచ్చక జర్నలిజాన్ని మానివేసి ప్రస్తుతం జర్నలిజం పై అభిమానంతో పత్రికలను చేరవేసే పేపర్ బాయ్ గా పని చేస్తున్న పున్నం చంద్ ని జర్నలిస్ట్ డే సందర్భంగా సీనియర్ పాత్రికేయులు వస్కా ప్రసాద్, యువ రిపోర్టర్ బబ్బు రాయుడు, రైతు నరసింహ చేతుల మీదుగా శాలువా కప్పి చిరు సత్కారం చేశారు.ఈ సందర్భంగా పున్నంచంద్ మాట్లాడుతూ నన్ను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొని సత్కరించినందుకు చాలా సంతోషంగా ఉందని ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ నరహరి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన ఆర్ బి ఎస్ కే వైద్య బృందం



ములుగు సెప్టెంబర్ 06, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శుక్రవారం: ఏటూరు నగరం మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే వైద్య బృందం డాక్టర్ నరహరి, సుజాత ల ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ వైద్యులు జే తిరుపతి కంటి పరీక్షలు నిర్వహించి దృష్టికి సరిపడు అద్దాలను ఆర్డరు పెట్టారు . కార్యక్రమంలో డాక్టర్ నరహరి, సుజాతలు విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని ప్రస్తుత వాతావరణానికి అనుకూలంగా ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు పలు సూచనలు సలహాలు అందించి దోమలు కుట్టకుండా చూసుకోవాలని, శుభ్రమైన నీటిని తాగాలని పరిశుభ్రత పాటించి వేడి వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. ప్రథమ చికిత్సలో భాగంగా పలు ఆరోగ్య సమస్యలకు ఔషధాలను వైద్యుల సూచన మేరకు ఫార్మసిస్ట్ భాస్కర్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల వైద్య సిబ్బంది, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



ములుగు సెప్టెంబర్ 06 , విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల రూపశిల్పి డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి పాల్గొని పిల్లలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలపగా పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో రసాయనక రంగులతో రూపొందించిన వినాయక మూర్తులను కాకుండా మట్టితో చేసిన గణేశ ప్రతిమలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుకృత మేడం,శిరీష మేడం,సురేష్ , రాజు ,పూర్ణేందర్,రఘు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ బి ఎస్ కే -నేరేడుచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు



నేరేడుచర్ల సెప్టెంబర్ 06 విజన్ ఆంధ్ర : రాష్ట్ర వ్యాప్తంగా 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల కొరకు కంటి పరీక్షలు నిర్వహించు కార్యక్రమంలో భాగంగా జి.ప.ఉ.పా.నేరేడుచర్ల విద్యార్థులకు పాఠశాల యందు కంటి పరీక్షలు ఆర్ బి ఎస్ కేఆధ్వర్యంలో నిర్వహించారు ఈకంటి పరీక్షలలో లోపాలున్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమగు కళ్లద్దాలను ప్రభుత్వం నుండి ఉచితంగా అందజేస్తార ఇట్టి కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే విద్యాధికారి డా: ఎస్ కే ఆరిఫ్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,ఆప్తాల్మిక్ అధికారి జగన్ మోహన్, ఫార్మాసిస్ట్ వనం నాగరాజు, ఉపాధ్యాయులు కట్టా వెంకటేశ్వరరావు,కొణతం వెంకటరెడ్డి, కట్టా శ్రీనివాస రెడ్డి, మాతంగి సైదులు, జానకిరాములు,శౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ అర్బన్ గణేష్ మండపలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారం



నిజామాబాద్ , సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర ) : ధన్ పాల్ లక్ష్మీ బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండో రోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది కలుగ కుంట పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని అన్నారు, రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపలకు సహకారం అందించడం జరిగిందన్నారు, హిందూ ధర్మ రక్షణ అండ్ మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేసారు,మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టితో చేసిన వినాయకులనే పూజిద్దాం

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్( విజన్ ఆంధ్ర ) : పర్యావరణ పరిరక్షణతో పాటు, వాతావరణ సమతుల్యానికి ప్రతి ఒక్కరు మట్టితో చేసిన వినాయకులనే వినియోగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టితో తయారుచేసిన సుమారు 2500 మట్టి గణపతులను గురువారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో సిబ్బందికి, కార్యాలయానికి వచ్చిన వారికి పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ,రంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడం వల్ల వాతావరణం కలుషితం అవుతుందని, అంతేకాక నిమజ్జనం చేసినప్పుడు నీరు సైతం కలుషితమవుతుందని, ఇది హాని కలిగిస్తుందని ,అందువల్ల ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడాలని కోరారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ,సహజ సిద్ధంగా తయారు చేసినది అయినందున మట్టి నీటిలో సులభంగా కరిగిపోతుందని, జల కాలుష్యం వంటివి కలగవని తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర ,కలెక్టర్ కార్యాలయ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కు నివాళులర్పించిన మేయర్ శాసనసభ్యులు

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



జి డబ్ల్యూ ఎం సి వరంగల్ సెప్టెంబర్ 6( విజన్ఆంధ్ర) : గురువారం అనారోగ్య కారణాలతో మృతి చెందిన 61 వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు పార్థివ దేహానికి హనుమకొండ లోని ప్రశాంత్ నగర్ లో గల ఆయన స్వగృహంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పూలమాలలు సమర్పించి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఇరువురు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నల్లగొండ, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): హెచ్ఐవి కేసులను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేకించి కేసులు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని తెలిపారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ,చికిత్స కోసం ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన "సంచార సమీకృత హెచ్ఐవి పరీక్ష వాహనాన్ని" జండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు, వాహన సౌకర్యం లేని ప్రాంతాలలో హెచ్ఐవి కేసుల గుర్తింపు, బాధితులకు చికిత్స అందించేందుకు ఈ వాహనం బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజలు హెచ్ఐవి బారిన పడకుండా కౌన్సిలింగ్ చేయడం, అవగాహన తీసుకు వచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలకు ఒక మంచి అవకాశమని , ఈ వాహనం ద్వారా ఎయిడ్స్ పై అవగాహనతో పాటు, చికిత్స, అలాగే కౌన్సిలింగ్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడైనా పాజిటివ్ కేసులు వస్తే చికిత్స అందించడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎయిడ్స్ పాజిటివ్ సోకినట్లయితే ముందే గుర్తించి చికిత్స అందిస్తే బిడ్డకు నెగటివ్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.కాగా ఈ సంచార సమీకృత హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్ష వాహనాన్ని రాష్ట్రంలోని 10 జిల్లాలకు కేటాయించగా, అందులో నల్గొండ జిల్లా ఒకటి. దీనిని దృష్టిలో ఉంచుకొని హెచ్ఐవి ఎయిడ్స్ పాజిటివ్ కేసులు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అరుంధతి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ సంపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంత మురికివాడలోని 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమం" పై నిర్వహించిన వర్క్ షాప్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 5 సంవత్సరాల లోపు పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, యుక్త వయసు బాలికలకు వివిధ రకాల పౌష్టికాహార కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ నేటికి గ్రామీణ ప్రాంతాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా తీవ్ర ,అతి తీవ్ర పోషణ లోపం, బరువు తక్కువగా ఉండడం, వయసుకు తగిన బరువు లేకపోవడం వంటి కారణాలతో అనేకమంది చిన్నారులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని తొలగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,దీంట్లో భాగంగా 5 సంవత్సరాల లోపు పిల్లల పోషణ ,ఆరోగ్యం, పరిశుభ్రతలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఆరోగ్యం, పౌష్టికాహారం 2 చాలా ముఖ్యమైనవి అని ప్రత్యేకించి మానవ జీవితంలో 5 సంవత్సరాలలోపు వయస్సు అత్యంత కీలకమైనదని, వారి భవిష్యత్తు ఆరోగ్యం పౌష్టికాహారం పైనే ఆధారపడి ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య ఆరోగశాఖ, ఐసీడీఎస్ లు సమన్వయంతో పనిచేసి పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంత మురికివాడలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి, పౌష్టికాహార కార్యక్రమాన్ని చూసి ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తున్నారని తెలిపారు .రాష్ట్రంలో అమలు చేస్తున్న బాలామృతం చిన్నపిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ప్రతినెల మొదటి తేదీన తీవ్ర, అతి తీవ్ర పోషన లోపంతో బాధపడుతున్న వారు ,అలాగే బరువు తక్కువ, వయసుకు తగిన బరువు లేకుండా ఉన్న పిల్లల బరువు పెరుగుదలను పర్యవేక్షించాలని ,వారి బరువులను క్రమం తప్పకుండా రికార్డు చేయాలని అన్నారు. వచ్చే నెల నుండి జిల్లా,మండల స్థాయి అధికారులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల పెరుగుదల నమోదు సక్రమంగా జరుగుతున్నది లేనిది పర్యవేక్షించాలని చెప్పారు. అంతేకాక వారి వివరాలను రికార్డు చేస్తున్నది లేనిది దగ్గరుండి పరిశీలించాలని అన్నారు .అతి తీవ్ర పోషణ లోపంతో బాధపడే పిల్లల ఇంటికి వెళ్లి వారి పౌష్టికాహారం తనిఖీ చేయాలని, వారు పౌష్టికాహారం వాడుతున్నది లేనిది పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పౌష్టికాహారం పై రూపొందించిన గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం "పిల్లలు పౌష్టికాహారం లోపంతో బాధపడకుండా రక్షించుకుంటామనే" ప్రతిజ్ఞను చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మ మాట్లాడగా, రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ కన్సల్టెంట్ రాహుల్ "పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమం "పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . జిల్లా ప్రోగ్రాం అధికారి పద్మజ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేయ చేయాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



జిల్లా ప్రతినిధి సిద్దిపేట 6 సెప్టెంబర (విజన్ ఆంధ్ర) : శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కృషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్ తో కలిసి అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష, గండిపల్లి గ్రామానికి చెందిన ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృషి కల్ప ఫౌండేషన్ సహకారంతో అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష, గండిపల్లి గ్రామానికి చెందిన ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ రెండు ఎఫ్పిఓ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించామని అన్నారు. ఎఫ్ పిఓ లను బలోపేతం చేసేందుకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దానిని ఉపయోగించుకొని వరి, పత్తి పంటలతో పాటు ఇతర వాణిజ్య పంటలను ఆధునిక పద్ధతిలో పండించి అధిక దిగుబడులను సాధించాలని అన్నారు. రైతులకు కృషి కల్ప ఫౌండేషన్ రైతులు పండించిన పంటలకు నేరుగా ఎలా బిజినెస్ చేయాలో నేర్పిస్తుందని, ఒక సంవత్సరం పాటు ఎఫ్ పిఓ లకు మరియు కొనుగోలు దారుల మధ్య అనుసంధానంగా పనిచేసి వ్యాపార మెలకువలు నేర్పిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ లో విజయం సాధించిన ఎఫ్ పిఓ లను సందర్శించేందుకు విజ్ఞాన యాత్రలకు వెళ్లాలని అన్నారు. ఎఫ్ పిఓ లోని సీఈవోలు అగ్రి ప్రొడక్ట్స్ మార్కెటింగ్ బిజినెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హార్టికల్చర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాలలో ఏ ఏ పంటలు వేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు, ఎప్పుడు పంట చేతికి వస్తుందని వివరాలను ఎఫ్ పిఓ లకు అందించాలని ఆయా పంటలు మరియు దిగుబడి అంచనాల మేరకు మార్కెటింగ్ కొరకు ప్రణాళికలు వేసేందుకు వీలవుతుందని అన్నారు. కృషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్ FPO లను వ్యవసాయ ఉత్పత్తులను సాధించేందుకు కృషి చేయడంతో పాటు ఎఫ్ పిఓ లు ప్రొడ్యూస్ చేసిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా కొనుగోలుదారులకు అమ్మితే అధిక లాభాలను పొందవచ్చని ఆదిశగా FPO లకు కావలసిన వ్యాపార శిక్షణను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఉత్పత్తులు క్వాలిటీగా ఉంటే వినియోగదారులను విశేషంగా ఆకర్షిస్తాయని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి జయదేవ్ ఆర్య, డిఆర్డిఏ ఏపీడీలు, నావార్డ్ డిడిఎం నిఖిల్ రెడ్డి, అక్కన్నపేట హార్టికల్చర్ ఆఫీసర్ కౌసల్య, ఏఈవోలు, ప్రహర్ష, ప్రసిద్ధ ఎఫ్పిఓల చైర్మన్లు, డైరెక్టర్లు, సీఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా "గుండెల రాయుడు"



ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి,సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ.......తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతిలకు రాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు,జి. భాను ప్రసాద్,ఎండి మున్నా,రింగు ధీరజ్, కొమ్ము రాజు,పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు.

## మట్టి తో చేసిన గణపతులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి జిల్లా కలెక్టర్ మను చౌదరి



జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర, సిద్దిపేట 06 సెప్టెంబర్ : మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి జిల్లా ప్రజలకు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్రపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ చాంబర్ లో మట్టి గణపతి ప్రతీమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా ప్రజలందరికీ తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్దమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి. జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు. పర్యావరణాన్ని కాపాడడంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అనంతరం సమావేశ y మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలెక్టరేట్ సిబ్బంది మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేశారు. పర్యావరణ ప్రేమికులు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరు భాగస్వామ్యం కావాలన్నారు.

## ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు

### లైంగిక అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

### కలుషిత రక్తం, తల్లి ద్వారా బిడ్డకు వస్తుంది

### ఎస్ఏపి కళాశాల ప్రిన్సిపాల్ జె. మందారిక



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 ( విజన్ ఆంధ్ర ) : ఎయిడ్స్ అంటువ్యాధి కాదని లైంగిక అసాంఘిక కార్యక్రమాల ద్వారా వస్తుందని ఎస్ఏపీ కళాశాల ప్రిన్సిపాల్ జె. మందారిక అన్నారు. శుక్రవారం శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవెల్ రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాకు సంబంధించిన వివిధ డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఏపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. మందారిక అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో HIV-AIDS నియంత్రణ నిర్మూలన గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయ AIDS పాజిటివ్ స్పీకర్ భవాని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ మాత్రమే మార్గమని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి అసాంఘిక లైంగిక కార్యకలాపాలు, కలుషిత రక్తాన్ని వాడటం, తల్లి నుండి బిడ్డకు వస్తుందని స్పష్టం చేశారు. ఇది అంటువ్యాధి కాదని, యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. వికారాబాద్ గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ ICTC కౌన్సిలర్ పి రవీందర్ పిల్లలకు HIV-AIDS పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని వివిధ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు జి రామచంద్రయ్య ,సంజీవరెడ్డి, మల్లేశం, సౌమ్య ,మనిషా, లక్ష్మణ్, NSS వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి

### చీకూరి లీలావతి



హుజూర్ నగర్. సెప్టెంబర్ 6( విజన్ ఆంధ్ర ప్రతినిధి): మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థ ద్వారా మీ అందరికీ మా యొక్క విన్నపం మట్టి గణపతిని ఎంత అందంగా ఉన్నాడో చూడండని, మట్టి గణనాథుడి పూజించడం వల్ల పర్యావరణాన్ని రక్షించుకోగలుగుతామని, నీటిని కలుషితం చేస్తే ఆ ప్రకృతి విలియతాండవం ఎలా ఉంటుందో మనం కళ్లారా ఇప్పుడు చూస్తామని, మళ్లీ ఇలాంటి పరిస్థితులు రాకోకుండా ఉండాలంటే సిద్ధి విఘ్నేశ్వరుని మట్టి విగ్రహం పెట్టి, పూజలు చేసి గణేశుడు అనుగ్రహం మనపై ఉండాలని కోరుకుంటున్నానని , ఈ సందర్భంగా అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



చేవెళ్ల, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి ఊరెళ్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శుక్రవారం చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి దవాఖాన సౌజన్యంతో మాజీ వైస్ ఎంపీపీ కర్నెశివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు బీపీ షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహ్మద్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

### - సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. రామస్వామి డిమాండ్



చేవెళ్ళ, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేవెళ్ల మండల కేంద్రంలో సీపీఐ కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీగా బయలుదేరి ఆర్ డి ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ప్రభు లింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షాల వలన నీట మునిగిన పంటలను, ఇండ్లు కోల్పోయిన బాధితులను, చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పరిష్కరించాలని, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చారు. చేవెళ్లలో 75 సర్వే నెంబర్లు ఇండ్ల స్థలాల కోసం గత 18 నెలలుగా గుడిసెలేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు చెల్లించాలని ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేయాలని రైతు రుణమాఫీ చెయ్యాలని రైతుబంధు వెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుధాకర్ గౌడ్, శీను, జంగయ్య, గోపాల్ రెడ్డి, ఎండి మక్బుల్, శివ మంజుల, షోరీలు, లలిత, యాదగిరి, పెంటయ్య, సాయిలు, ప్రభాకర్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే చేసిన భూమికి పెగ్మార్కింగ్ పూర్తి చేయాలని , అవార్డు పాస్ చేసి ఇరిగేషన్ అధికారులకు స్థలం అప్పగించాలని సూచించారు. అనంతరం కర్నెతాండ సందర్శించి అక్కడ నీస్తున్న వృద్ధాశ్రమ భవనం, నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్, దర్వాజలు త్వరగా అమర్చి పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ ను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, జి.సి.డి. ఒ శుభలక్ష్మి, ఘనపూర్ తహసిల్దార్ పాండు, ఎంపిఓ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# గణేష్ మండపాల వద్దా సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలి: సీఐ శ్రీనివాస్.



పరిగి, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పరిగి మున్సిపాలిటీ తో పాటు పరిగి డివిజన్ పరిధిలోని, పరిగి మండల, దోమ మండల, పూడూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పరిగి సీఐ శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, గణనాథుని నిమజ్జనం అయ్యేవరకు రాత్రి సమయంలో గణనాథుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఉండాలని తెలియజేశారు. గణేష్ మంటపాలలో అతుకులు లేనటువంటి వైర్ లను వాడి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారి సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నందువల్ల మండపం లో వర్షం పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవంచానియా సంఘటలను జరిగిన అసంఘిక కార్యకలాపాలకు పాల్పడిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



బూర్గంపహాడ్,సెప్టెంబర్ 06(విజన్ఆంధ్ర): ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉపాధ్యాయ దినోత్సవం గురించి వివరించారు. మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి ఉపాధ్యాయుల కృషి పాత్రల గురించి వివరించారు ఉపాధ్యాయులైన పి సుధాకర్, సుజాత, తేజవత్ రమేష్, అజంతా కుమారి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్లు జెకె దాస్, టిఎస్ భాస్కర్ రావు, జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్, చెంగల్ రావు, డేవిడ్ అలివర్, యాగి చంద్రశేఖర్, చాంద్బాషా డాక్టర్ విజయకుమార్ ప్రతాప్ శివశంకర్ రోటరాక్ట్ క్లబ్ తరఫున ప్రెసిడెంట్ అరవిందన్, సెక్రటరీ చైతన్య, ఉమామహేశ్వరి, దీపక్, రామకృష్ణ, గుత్తెదారులు సత్యనారాయణ, మహేష్ రెడ్డి, వీరరాజు, వివిఎన్ ప్రసాద్, బసప్ప రమేష్, కెవిఎస్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : వినాయక చవితిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లోకామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగినది. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయక చవితి పండుగను జిల్లాలోని ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో DM&HO చంద్రశేఖర్.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి వారి కార్యవర్గ సభ్యులు. TGO జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి కార్యవర్గ సభ్యులు. జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

## హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర న్యూస్) రాజేంద్ర నగర్ సర్కిల్ ల్లోని దుర్గా నగర్ చౌరస్తాలో నిత్యం కురుస్తున్న వర్షాలతో ఏర్పడిన గుంతలను రాజేంద్ర నగర్ ట్రాఫిక్ పోలీసులు పూడ్చివేశారు. ఈ చౌరస్తా లో లోతైన గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి గుంతల ను పూడ్చారు. మైలార్దేవ్ పల్లి నుంచి కాటేదాన్ వైపు ఫ్రీ లెఫ్ట్ ఉండటం అక్కడ ఏర్పడిన గుంతల వల్ల వాహనాల వేగం తగ్గి ట్రాఫిక్ కు అంతరాయము ఏర్పడుతుందని. ఈ సమస్యను గమనించిన రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింహా గౌడ్, ట్రాఫిక్ ఏ ఎస్ ఐ పరిమళ ఇతర ట్రాఫిక్ సిబ్బంది శుక్రవారం ట్రాక్టర్ లో మట్టి తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించారు. జీ హెచ్ ఎం సి అధికారులు చేయాల్సిన పనులు ట్రాఫిక్ పోలీసులు చేయటంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రేరణ ఫౌండేషన్"సామాజిక సేవలు" స్ఫూర్తిదాయకం

**ఓబీసీ మోర్చా అఖిల భారత అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ కితాబు**

**ఉచితంగా మట్టి గణనాధుల పంపిణీ చేసిన కార్పొరేటర్ పావని వినయ్ కుమార్,ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్**

ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): సమాజానికి, అట్టడుగు వర్గాల ప్రజలకు తమ వంతు సేవ చేయాలని సామాజిక సేవా దృక్పథంతో ప్రేరణ ఫౌండేషన్ ను స్థాపించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, డైరెక్టర్ పూజా గుప్తా సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ఓబీసీ మోర్చా అఖిల భారత అధ్యక్షుడు,ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ కితాబు ఇచ్చారు. శుక్రవారం మహా హైదరాబాద్ నగరంలోని శీతల్ గ్రాండ్ బజార్, అశోక్నగర్ సమీపంలో హెచ్ఎండీఏ సహకారంతో పూజా గుప్తా స్థాపించిన ఎన్జిఓ ప్రేరణ ఫౌండేషన్ ద్వారా ఉచిత పర్యావరణ అనుకూల గణేష్ విగ్రహం పంపిణీకి ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తో కలిసి కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఎంపీ ఉచితంగా మట్టి గణనాథులను కాలనీవాసులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ......పర్యావరణ పరిరక్షణను ప్రతి భారతీయుడు బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే సామాజిక సేవా కార్యక్రమాలను, ఆలోచనలను అందిపుచ్చుకొని సమాజానికి, భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.దచీశీఅవг

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించుదాం

## ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్

కామారెడ్డి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : వాతావరణం కల్షితమవుతున్న ఈ సమయంలో మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ మేరకు కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎం గార్డెన్స్ లో శుక్రవారంచత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుంది కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించి భక్తులకు అవగాహన కల్పించాలి, 20 వేల మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఒక అడుగు ముందుకు వేసిన చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారు ఇలాగే సమాజానికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి పనులు చేయాలని వారిని ప్రోత్సహించారు ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా ఎన్నో చేపట్టి నా సహాయం కూడా తీసుకోవాలి వారిని కోరు వారు చేస్తున్న ఉచిత అంబులెన్స్ ఇంటింటి కీ జుట్ బస్తాలను ఎదచీశీఅవగంపిణీ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమకూర్చడం వంటి పనులు చేస్తున్నారు అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బిబిపేట దోమకొండ మండలాలకు చెందిన మాజీ ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు వరదలు వర్షలతో బాధల్లో ఉంటే అయ్యఫామ్ హౌస్ లో కొడుకు విదేశాల్లో జల్సాలు చేస్తున్నారు

## ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, సెప్టెంబర్ 6,( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు రైతులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతుంటే ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ఫామ్ హౌస్ లో ఆయన కొడుకు కేటీఆర్విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎద్దేవా చేశారు.కామారెడ్డి జిల్లాబిబిపేట పెద్ద చెరువును అధికారులతో కలిసి ప్రభుత్వ సలహా దారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామన్నారు. బిబిపేట చెరువు నిండటం రైతులకు శుభ సూచకమన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పూర్తిగా నిండింది. స్థానిక రైతులు తన దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. రైతు రుణమాఫీ జరగని రైతుల కోసం



గ్రామ గ్రామాన సర్వే చేసి కలెక్టర్ కార్యాలయంలో సహాయక కౌంటర్ ను ఏర్పాటు చేస్తాము. రైతులకు రుణమాఫీ చేసి ఆదుకుంటే ప్రతిపక్షాలు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు మింగుడు పడడం లేదని అన్నారు . ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేస్తూ తమ స్థాయిని తగ్గించుకుంటున్నారు . అకాల వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కెసిఆర్ ఫామ్ హౌస్ లో కేటీఆర్ విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు ప్రజలు ఇక వారికి శాశ్వతంగా విశ్రాంతి ఇస్తారు అని అన్నారు.

# ఇబ్రహీంపట్నంను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతా...!!

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే

## దండుగా కదంతొక్కిన ప్రజాప్రతినిధులు,ప్రజలు, యువతరం కులాహలం

## కురుమ కండువాను తలపాగా చుట్టిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్/ఎల్బీనగర్ సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్ది, అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్, కోహెడ, మునగనూరు, బ్రాహ్మణపల్లి, ఉమార్ ఖాన్ గూడ తదితర వార్డుల్లో రూ.16కోట్లపై చిలుకు నిధులతో మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 70 అభివృద్ధి పనులకు టీజీ ఆర్డీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, కౌన్సిలర్స్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పర్యటనలో



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో కార్యక్రమం చివరి వరకు జన సముద్రాన్ని తలపించింది. ప్రతి వార్డుల్లో కాలనీ సంక్షేమ సంఘాలు, గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. కోహెడ గ్రామంలోని ఐదో వార్డులో కౌన్సిలర్ బండారి బాలరాజ్ అలియాస్ బాలప్పకురుమ ఎమ్మెల్యేను కురుమ కండువతో సన్మానించి తలపాగా చుట్టించారు. జన సమూహాన్ని తిలకించిన ఎమ్మెల్యే ఒక్కింత ఆనందాన్ని వ్యక్తం చేశారు. తానెప్పుడూ ప్రజల మనిషి నేనని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని కనివిని ఎరగని రీతిలో నూటికి నూరు శాతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పేర్కొనడంతో ఈ సందర్భంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు తనకు సమానమేనని, ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను పూర్తి చేసి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించేంతవరకు నిద్రపోనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా విరాజిల్లుతూ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ముమ్ముందు రోజుల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తూ మరో 10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధికి వందల కోట్ల రూపాయలను, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని శశశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు బండారి బాలరాజ్, కంబాలపల్లి ధనరాజ్, కరాడి శ్రీలత అనిల్ కుమార్, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా,కొంద్రు మురళి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, తదితర కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య కురుమ,మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ కురుమ, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారుల బృందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు

**- పిల్లలకు పౌష్టికాహారం అందించాలి**



షాబాద్: సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ అధికారిని అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలకు సరైన ఉత్సాహం అందించడం ద్వారానే వారికి ఎటువంటి చూడగలుగుతామని అన్నారు. అదేవిధంగా వయసుకు తగిన ఈ బరువు ఉండాలని దానికి తగిన పోషకాహారం అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో బాల బాలికలు,తల్లులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



చేవెళ్ల,సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సామాజికవేత్త పి. రామకృష్ణారావు పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత (ఉపాధ్యాయులు) పి. రామకృష్ణారావు హాజరై మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో సహజసిద్ధంగా ప్రత్యేకంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఏటా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాకేష్, సున్నపు ప్రవీణ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్హా శాంతి వనంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాల జాతీయ సదస్సు ప్రారంభం

**- హార్ట్ఫుల్‌నెస్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల జాతీయ సదస్సు.**

**- ముఖ్యఅతిధులుగా డా.హిమాంశు పాఠక్,డా. ఆర్.సి.అగ్రవాల్.**




నందిగామ:సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర) : హార్ట్ఫుల్‌నెస్,భారత ప్రభుత్వ సంస్థ ఐసిఏఆర్,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కలిసి,హార్ట్ఫుల్‌నెస్ ప్రధాన కార్యాలయం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో రెండు రోజుల వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల జాతీయ సదస్సును ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి డా.హిమాంశు పాఠక్ (సెక్రటరీ, డేర్ & డీజీ, ఐసియార్),డా. ఆర్.సి.అగ్రవాల్ (డిప్యూటీ డీజీ, వ్యవసాయ విద్య,ఐసియార్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సదస్సులో హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ గురు దాజి పాల్గొని వైస్ ఛాన్సర్లని ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 62 మంది వైస్ ఛాన్సలర్లు,11మంది ఐసిఏ ఆర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.వ్యవసాయ విద్యా విధానం,పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు,వ్యవసాయంలో సాంకేతికత,మరియు యువత శిక్షణపై ముఖ్య చర్చలు జరిగాయి.

# ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్.**



షాబాద్:సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర): లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో షాబాద్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల అందరికీ మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు.ప్రతి ఏటా తమ సంస్థ ఉపాధ్యాయులను సన్మానిస్తూ వస్తోందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అందర్నీ సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవింద్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు అచ్చ నవీన్ జన్మదిన వేడుకలు..



పినపాక ఆర్ సీ, సెప్టెంబర్06 (విజన్ఆంధ్ర): రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చ నవీన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనారోగ్యలకు మెడికల్ ఆఫీసర్ దుర్గ భవానీ తో కలిసి పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు ముంపు గ్రామమైన పినపాక మిల్లుగుంపు వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా నిచ్చారు..నియోజకవర్గంలో అందరికీ బాసటగా ఉంటూ ఆపద అంటూ ఆశ్రయించిన వాళ్ళని సొంత కుటుంబ సభ్యులుగా అక్కున చేర్చుకుంటున్న అచ్చ నవీన్ కి నియోజకవర్గంలోని పలు రాజకీయ నాయకులు సామాజిక సేవ కార్యకర్తలు అభిమానులు మిత్రులు సామాజిక మాధ్యమాల ద్వారా చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక మాజీ సర్పంచ్ గోగ్గల నాగేశ్వరరావు, కోడిరెక్కల సాయికుమార్, నిమ్మ లింగారెడ్డి,కదిరి రాజు, యోగి,కల్తీ ప్రభాకర్, బోడ తిరుపతి, మేడి వేణు, సోంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయూత

## వరద బాధిత జర్నలిస్టులకు నిత్యవసరంల పంపిణీ

## జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా :ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర): జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరోసారి చాటిచెబుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరదలకు ఖమ్మం లోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శుక్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్భాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె. రామనారాయణ, టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి. రాఘవ, (ఐజే యు) నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ , జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొ ప్పల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బాగిర్తి పల్లిలో వదినెను హతమార్చిన మరిది

కామారెడ్డి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): తండ్రిని ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు ఖర్చులు బాగా అవుతుండడంతో భూమి అమ్ముదామనగా, వదినె వ్యతిరేకించడంతో కోపంతో ఊగిపోయి మరిది చాకుతో ఆమెను హతమార్చిన ఘటన శుక్రవారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బాగిర్తిపల్లిలో ఉద్రిక్తతకు దారి తీసింది. వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన మంద పోచయ్యకు ఇద్దరు కుమారులు రాములు, సురేష్ ఉన్నారు. సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఆయన పేరున ఉండడంతో గత కొంతకాలంగా భూ తగాదా విషయమై అన్నదమ్ముల మధ్య పంచాయతీ నడుస్తోంది. ఇదంతా ఏం బాధ అంటూ వదినె లావణ్య (36) యేసు మని ) రెండు రోజుల క్రితం 20 వేల రూపాయలు అప్పు తెచ్చి మరిది సురేష్ కు అప్పగించింది. ఇవాళ ఉదయం తన ఇంటి పక్కన ఉన్న గుడిసెలో బాసన్లు తోముతున్న లావణ్య పై వెనకాల నుంచి వచ్చి చాకుతో మెడ పై దాడి చేయడంతో భయపడి పోయి ఆమె అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. ఈలోపు అన్న కుమారుడు జస్వంత్ ను సైతం హతమార్చేందుకు ప్రయత్నించాడు. ఈ లోపు అన్న కుమారుడు తప్పించుకొని పారిపోగా అన్న రాములు, చుట్టుపక్కల వారు సురేష్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారిని చేతిలో ఉన్న చాకుతో బెదిరించడంతో పక్కకు తప్పుకున్నారు. తప్పించుకొని కొద్ది దూరం వెళ్లిన వదినెను వెంబడించి చాకుతో పొడిచి హతమార్చాడు. ఈ విషయం గ్రామంలో దావనంలా వ్యాపించడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకున్నారు. వదినెను హతమార్చి అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్ఐ సాయికుమార్ నేతృత్వంలోని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

తమ కూతురు హత్య కావడానికి అత్తమామలే ప్రధాన కారణమని ఆరోపిస్తూ హతురాలు లావణ్య బంధువులు అత్తమామల పై దాడి చేసే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఆగ్రహంతో ఊగిపోతున్న బంధువులను, గ్రామస్తులను సముదాయించి పక్కకు తప్పించగా బంధువులకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

మద్యం కోసం తోటి స్నేహితుడిని హత్య చేసిన స్నేహితులు

దీంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావుతో పాటు కామారెడ్డి రూరల్ సీఐ రామన్, మాచారెడ్డి ఎస్ఐ అనిల్, దోమకొండ ఎస్ఐ ఆంజనేయులు, రామారెడ్డి ఎస్ఐ నరేష్, రాజంపేట ఎస్ఐ పుష్పరాజ్ లతోపాటు స్పెషల్ పార్టీ బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. ఈలోపు సురేష్ నివసిస్తున్న ఇంట్లోనే తల్లిదండ్రులను బంధించి తాళాలు వేయించారు. అక్కడికి ఎవరు రాకుండా పోలీసులు రక్షణ కల్పించారు.

భూమిని మృతురాలి కుమారుడిపై చేసే వరకు శవాన్ని తరలించేది లేదని...

మృతురాలి అత్తమామలపై ఉన్న నాలుగు ఎకరాల భూమితో పాటు, ఆస్తులన్నీ ఆమె కుమారుడు జస్వంత్ పేరున చేసే వరకు మృతదేహాన్ని ఇక్కడి నుంచి కదిలించేది లేదని "

# పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యత



కాప్రా/కీసర, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర ప్రతినిధి):పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించి పర్యావరణాన్ని కాపాడే క్రమంలో కృషి చేయాలని వాటర్ వర్క్స్ ఎం.డి. అశోక్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుని ఉత్సవాలు పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ లయన్ కొత్త రామారావు తో కలిసి ఆయనకు మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి గణపతులు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మట్టి వినాయకులను విరివిగా పంచుతూ పర్యావరణ పరిరక్షణ ప్రచార బాధ్యతను నిర్వహిస్తున్న కొత్త రామారావు సేవలను అభినందించారు. అదేవిధంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదాన్ని సైతం అందజేశారు రు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ఎస్.ఏ. రహీం,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారంను ప్రోత్సాహిస్తున్న లాడ్జి నిర్వాహకులు

## తనిఖీల్లో పట్టుబడ్డ ఆరుగురు విటులు

## మంచిర్యాల సిఐ బన్సీలాల్




మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 06,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ మధ్య వ్యభిచారం మూడు పువ్వులు ఆరు కాయలు గా విరాజిల్లుతుందని చెప్పాలి.గత రెండు నెలల క్రితం పట్టణంలోని లక్ష్మి నగర్ లో పట్టు బడాగా,వారం క్రితం ఎల్ ఐ సి కార్యాలయం సమీపంలో,ఇప్పుడు బెల్లంపల్లి చౌరస్తా లోగల లాడ్జి లో ఇలా ఇంత జరుగుతున్నా ఈ వ్యవహారం ఆగడం లేదు.శుక్రవారం ఉదయం 10 గం లకు మంచిర్యాల పోలీసులకు అందిన సమాచారం మేరకు బెల్లంపల్లి చౌరస్త లోని సాయి రెసిడెన్సీ లాడ్జి లో రైడ్ చేయగా ఆరుగురు విటులు బెల్లంపల్లి కి చెందిన సుంకరి శివయ్య, మందాల శివ ఆశిష్ గోదావరిఖని,జగిత్యాల జిల్లా వెల్గటూర్ కు చెందిన గోస్కులా ప్రశాంత్, ఆకుల ప్రశాంత్, గోదావరిఖని, రౌతు కార్తీక్, గోదావరిఖని, లక్సట్టిపేట్ కు చెందిన తిరుపతి మహిళలతో లాడ్జి రూమ్స్ నందు పట్టుబడ్డారని పట్టణ సిఐ ఆర్. బన్సీలాల్ తెలిపారు.వీరిని పూర్తిగా విచారించగా వీరు లాడ్జి మేనేజమెంట్ కు రెండు గంటలు మహిళలతో రూమ్స్ నందు ఉండుటకుగాను రూ,11 వందలు చెల్లించగా అనుమతి ఇచ్చినట్లు తెలిపినారు. లాడ్జి మేనేజ్ మెంట్ డబ్బులు తీసుకొని వ్యభిచారమును ప్రోత్సహిస్తున్నట్లు విచారణలో తేలాగా లాడ్జి మేనేజర్ మోటం జనార్దన్ తో సహా ఆరుగురు విటులను అదుపులోకి తీసుకొని మేనేజమెంట్ వారి నుండి విటులు చెల్లించిన ఆరు వేల ఆరు వందల రూపాయలు నగదు సీజ్ చేసి పై ఏడు గురు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వీరితో పాటు లాడ్జి ఓనర్ పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.లాడ్జి ఓనర్ ను త్వరలో అరెస్ట్ చేస్తామని సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ లు సనత్ కుమార్,సత్తయ్య ,సిబ్బంది ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు వాడాలి : డిసిపి పద్మజ




కాప్రా/కీసర, సెప్టెంబర్ 6,(విజన్ ఆంధ్ర ప్రతినిధి): పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయకులను వినియోగించాలని మల్కాజ్గిరి డి.సి.పి. పద్మజా పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో ఆమెకు మట్టి గణపతిని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ఘనంగా నీటి కాలుష్యం లేకుండా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా తిరుపతి ప్రసాదాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్. ఏ. ఎస్. రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ. రహీం, లచ్చిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# యువ శాస్త్రవేత్తను కోల్పోవడం బాధాకరం

## మల్కాజ్గిరి ఎంపీ దుండిగల రాజేందర్



కారేపల్లి,సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర): భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచే యువ శాస్త్రవేత్తను కోల్పోవడం బాధాకరమని,ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకుంటున్నట్లు భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి ఎంపీ దుండిగల రాజేందర్ అన్నారు.శుక్రవారం గంగారం తండాకు చేరుకున్న రాజేందర్ ఆకేరు వాగు వరద ఉధృతిలో మృతి చెందిన అశ్విని,మోతిలాల్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు.భాజపా ప్రభుత్వం తమ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వీవి రావు,భాజాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు,సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ కమిషన్ మెంబర్ తురక నరసింహ,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారు వెంకన్న,మండల అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్



రాజేంద్రనగర్ సెప్టెంబర్6(విజన్ ఆంధ్ర న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతాంగాని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు.శంషాబాద్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోలు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలతో కలిసి ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ వర్షాలకు చిన్న సన్న కారు పేద ప్రజల ఇండ్లు కూలిపోయాయని జిల్లాలో అనేకచోట్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు మండల కేంద్రాలకు పట్టణ కేంద్రాలకు రావడానికి అనేక అవస్థలు పడుతున్నారని రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని అలాగే కూలిపోయిన ఇండ్లను తక్షణమే నిర్మాణం కోసం ప్రభుత్వం పేదలకు ఆర్థిక సహాయం అందించాలని జంగయ్య డిమాండ్ చేశారు. ఈ వర్షాల కారణంగా గ్రామాలలో అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ఆరోగ్యశాఖ తగిన జాగ్రత్తలు తీసుకొని గ్రామాలలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయాలన్నారు.

# మట్టి వినాయకులని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

## -మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి



కాప్రా/కీసర, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయకులనే ఏర్పాటు చేయాలని మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి స్థానిక ప్రజలను కోరారు. వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం నాడు తన ఇంటివద్ద మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, మొగులయ్య, బాల్ నరసింహ, మల్కరమాదేవీ, వంజరి ప్రవీణ్, సురేందర్ రావు, కుందనపల్లి నరసింహ, వాసుదేవ్, మీరా, శ్రీనివాస్, భద్రీనాథ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# గుంతల మయంగా రోడ్డు...

## వాహనదారుల అవస్థలు

**అగమ్య గోచరంగా మారిన హమీదుల్లా నగర్ రోడ్డు దుస్థితి**

**ఏళ్ల తరబడి ఇదే తంతు అయినా పట్టించుకోని వైనం**

**ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని వాహనదారుల వేడుకోలు**






రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్రా న్యూస్): మండల పరిధిలోని హమీదుల్లా నగర్ కు వెళ్లే దారి దారుణంగా మారి గుంతల మయం కావడంతో వాహనదారులు నిత్యం అవస్తలు పడుతున్నారు.ఇక్కడ ఏళ్ల తరబడి రోడ్డును పట్టించుకోకపోవడంతో పూర్తిగా శిథిలావస్థలోకి మారి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నా అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లి నుంచి అమిదుల్లా నగర్ వెళ్లే మార్గం ఎంఎస్ గార్డెన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు పూర్తిగా శిథిలావస్థలో కి మారి పెచ్చులు ఊడి పెద్ద ఎత్తున గుంతలుగా మారి వాహనదారులు కదలలేని దుస్థితిలో ఈ రోడ్డు మార్గం ఉన్నా కనీసం పట్టించుకోవడంలేదని మరమ్మత్తులకైనా నోచుకోకపోవడం దారుణమని అటు స్థానికులు వాహనదారులు వాపోతున్నారు. తొండుపల్లి రైల్వే మార్గం గుండా వెళ్లె ఈ మార్గంలో హమీదుల్లా నగర్ చిన్న గోల్కొండ పెద్ద గోల్కొండ కిషన్ గూడా తదితర గ్రామ ప్రాంతం వాళ్ళు వాహనాల ద్వారా ఈ మార్గం గుండా వెళ్తుంటారు. అదేవిధంగా పలు వాహనాలు సైతం ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి పగలు సైతం నిత్యం వాహనాల రాక పోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మరమ్మతులు చేపట్టక పోవడం దారుణం అదేవిధంగా ఈ మార్గం సుమారు 10 ఏళ్లుగా కొత్త దారి వేయక పోవడం పూర్తిగా శిథిలావస్తకు చేరి పెద్ద ఎత్తున గుంతలుగా మారడంతో వర్షం పడిన ప్రతిసారి గుంతలలో నీరు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు వివిధ గ్రామాలకు రాకపోకలు సాగించే ఈ మార్గాన్ని అధికారులు పట్టించుకోని తాత్కాలిక మర్మతులైన చేపడితే కొంతలో కొంతవరకు ప్రయోజనం ఉంటుందని స్థానికులు వాహనదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ మార్గాన్ని పై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కాంస్య పతక విజేత దీప్తి జీవన్ జికి శంషాబాద్‌లో ఘన స్వాగతం

## పెద్ద ఎత్తున స్వాగతం పలికిన అభిమానులు

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 6 (విజన్ఆంధ్రన్యూస్): ఆరావలం పిక్స్‌లో కాంస్య పథకం సాధించిన దీప్తి జీవన్ జి కి శంషాబాద్ ఎయిర్పోర్ట్ లోఘన స్వాగతం పలికారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం పారా ఒలంపిక్స్ 2024 పారస్‌లో జరిగిన ఒలంపిక్ గేమ్‌లో సత్తాచాటి పథకం సాధించిశంషాబాద్ రాజీవ్‌గాంధీ విమానాశ్రయం కు చేరుకున్న పారా ఒలంపిక్స్ విజేతకుభారీ గా విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా గోపిచెందు గృహమునకు బయాలుదేరారు..

అడ్మిషన్లు ప్రారంభమైనవి



వినాయక చవితి శుభాకాంక్షలు

ట్రేడ్స్ :-
ఎలక్ట్రీషియన్,
ఫిట్టర్

డింపి ఐటిఐ
కాలేజ్ రోడ్, రాంనగర్, మంచిర్యాల

# సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





కాప్రా/కీసర, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): డాక్టర్. ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి పురం కాలనీ లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని శుక్రవారం నాడు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగాబండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.